


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 06 నవంబర్ 2025

పేజీలు 17





## రూ. 10 లక్షలు చేతులు మారిన వైనం..

## అంగడి సరుకుగా విద్యుత్ ఆపరేటర్ పోస్టు..



ధనం ఇద: జగత్.. మనీ మేక్స్ మెనీ థింగ్స్ అన్న నానుడికి అతికినట్టుగా సరిపోతుంది ఈ కథనం. ఉదయం లేస్తే.. మీరు అవినీతి పరులంటే.. మీరే అవినీతిపరులని వాదోపవాదాలు చేసుకుని.. పత్రికల ముందు తమను మించిన సచ్ఛీలురు లేరంటూ కలరింగ్ ఇచ్చే అనంతపురం రూరల్ మండలం అధికార ప్రతిపక్ష నేతల అసలు బండారం బట్టబయలైంది. డబ్బులు విషయంలో పార్టీలతో పనేంటి.. ఆ మాటకొస్తే..

డబ్బుల పందేరంలో ఒకటైన అధికార ప్రతిపక్ష పార్టీలు..

02

ఆలస్యంగా వెలుగులోకి.. 'నేటి దినపత్రిక సూర్య' గుప్పెట్లో ఆధారాలు..

నీకెంత నాకెంత.. అన్న ధోరణితో సర్దుకుపోదాం బ్రో ( తమ్ముడు).. అవకాశం ఉన్నంతవరకు సర్దేద్దాం బ్రో అన్నట్టుగా వ్యవహరించి విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ పదవిని అంగడి సరుకుగా అమ్మేసిన వ్యవహారం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అసలు విషయానికొస్తే.. అనంతపురం రూరల్ మండల పరిధిలోని తాటిచెర్ల సబ్ స్టేషన్ లో ఖాళీగా ఉన్న ఆపరేటర్ పోస్టు పై వైసిపి పార్టీకి చెందిన ఓ రెడ్డి ఆశపడ్డాడు.

అనంతపురం న్యూ సిటీ, మేజర్ న్యూస్

---

కాంతులీనిన శైవక్షేత్రాలు..

శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు..

జ్వాల తోరణ దర్శనంతో తరించిన భక్తజనం..

కార్తీక మాస అత్యంత పర్వదినం అయిన పౌర్ణమి రోజున శివాలయాలు ఓం నమశ్శివాయ నామస్మరణతో మర్మగాయి. శైవక్షేత్రాలన్నీ కార్తీక దీపాలతో కాంతులైనాయి. ముత్తైదువులు, శివ భక్తులు కార్తీకదీపం వెలిగించి తాంబూలం సమర్పించారు. జ్వాలాదీప దర్శనంతో భక్తులు తరించారు.



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

# ఓం శివోహం..

04



---




## ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ లైసెన్స్ రద్దు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న ఎన్ ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణం లైసెన్స్ రద్దు విధితమే. బుధవారం దుకాణదారుడు కి లైసెన్స్ రద్దు కాపీలను అందజేసేందుకు డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకులు జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ , మండలం వ్యవసాయ అధికారి ఏ వెంకట్ కుమార్, విఆర్ఓ లు సంయుక్తంగా కలిసి వెళ్ళగా దుకాణం మూసి వేశారు. దీంతో అధికారులు దుకాణం షట్టర్ పై ఎరువుల లైసెన్స్ రద్దు ఆదేశాల కాపీని అతికించి పంచనామా చేశారు.

---

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై ఫైరైన కౌన్సిలర్లు...

# ఫ్యాక్షనిజాన్ని పెంచి పోషించింది కేతిరెడ్డి పెద్దారెడ్డి



ఫ్యాక్షనిజాన్ని పెంచి పోషించింది నువ్వే అంటూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై టిడిపి కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్న అధికారంలో లేకపోయినా కూడా పోలీసులు నీకు ఎప్పుడు సెక్యూరిటీని ఇచ్చారు. నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నలుగురు గన్మెన్లతో ఎలా అయితే అరాచకాన్ని సృష్టించావో ఈరోజు అధికారం లేనప్పటికీ కూడా నువ్వు ఇంత స్వేచ్ఛగా తిరుగుతున్నావు అంటే అది మా ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి, మా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి దయాదాక్షిణాల వల్లనే అని మేము బహిర్గంగా చెప్పగలుగుతున్నాం.

- పెద్దారెడ్డి పై ధ్వజమెత్తిన కౌన్సిలర్లు
- తమ ఎమ్మెల్యే తమ మున్సిపల్ చైర్మన్ దయాదాక్షిన్యాలతో స్వేచ్ఛగా తిరుగుతున్నావని స్పష్టం
- కేతిరెడ్డి పెద్దారెడ్డి వైఎస్ఆర్సిపి శ్రేణులపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు

03

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** అప్పట్లో నీ తొత్తు డిఎస్పీ చైతన్య లాంటి వాళ్ళు ఈరోజు మాకు లేరు. అప్పుడున్న ఎస్పీ సత్య యేసుబాబు, పక్కిరప్ప లాగా ఇప్పుడు ఉన్న ఎస్పీ జగదీష్ నిష్పక్షపాతంగా వ్యవహారిస్తూ అలాగే. తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి మంచివారు కాబట్టే నీ దురాగతాలు, నీ రౌడీయిజం ఇంకా నడుసుతున్నది..

---



### ప్రముఖుల రాకపై

## భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ..

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల సందర్భంగా ప్రముఖుల రాకపై ఎస్పీ సతీష్ కుమార్ భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. బుధవారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభా మందిరం ఎదుట, శాంతిభవన్ తదితర ప్రాంతాలను స్థానిక పోలీస్ అధికారులతో కలిసి ఎస్పీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 19వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు 22వ తేదీ ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ రానున్న నేపథ్యంలో ట్రస్ట్ ప్రతినిధులతో కలసి ప్రశాంతి నిలయంలో పర్యటించారు. 23వ తేదీ హిల్ వ్యూ స్టేడియం నందు శ్రీ సత్య సాయి బాబా శతజయతి వేడుకలు భారీ ఎత్తున జగనన్న నేపథ్యంలో అక్కడ చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు

మిగతా 2లో



## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 31,49,207 సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులుతో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషకర మని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మురడి అంజన్న సేవలో జడ్జి సాధుబాబు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి సేవలో అనంతపురం అడిషనల్ జడ్జి సాధు బాబు కుటుంబ సమేతంగా అంజన్నను దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో జడ్జి కు స్వాగతం పలికారు.. ఆంజనేయ స్వామి ప్రతిమను జడ్జి కు అందించి శాలువా పూలమాలతో సత్కరించారు.. అనంతరం జడ్జి అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. హీరేహాళ్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, సిబ్బంది, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, ఆలయ మాజీ ధర్మకర్త వెంకట్ రెడ్డి , అర్చకులు పవన్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ప్రముఖుల రాకపై భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ..

➤ మొదటి పేజీ తరువాయి

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సత్యసాయిబాబా మహాసమాధిని దర్శించుకునే సందర్భంలో చేపట్టాల్సిన భద్రతపై పరిశీలన జరిపారు. ఈనెల 15 నుంచి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. శత జయంతి వేడుకలకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన మంత్రులు పెద్ద ఎత్తున రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన బందోబస్తు విధులపై అధికారులతో చర్చించారు.

## అండర్ 23 ఆంధ్రా క్రికెట్ జట్టుకు ఎస్వీ కళాశాల విద్యార్థి ఎంపిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో మొదటి సంవత్సరం బిబిఎ చదువుతున్న జి .మల్లికార్జున అనే విద్యార్థి అండర్ 23 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రాతినిథ్యం వహించే జట్టులో చోటు దక్కించుకోవడం అభినందనీయమని కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి తెలిపారు.ఈనెల 9 నుండి బరోడాలో బి సి సి ఐ ఆధ్వర్యంలో నిర్వహించే వన్డే క్రికెట్ మ్యాచ్ కి ప్రాతినిథ్యం వహించనున్నాడని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్,కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎ.శ్రీనాథ్, పి.డి యం. శ్రీనివాసులు నాయక్, అధ్యాపకులు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

## కాశీ విశ్వేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



నార్పల మేజర్ న్యూస్ : నార్పల మండలంలోని శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తి తరంగాలు అలుముకున్నాయి. కార్తీక మాసం రెండవ వారం కార్తీక పౌర్ణమి కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు, దీపారాధనలు నిర్వహించారు. రంగురంగుల పూలతో స్వామి వారిని విద్యుత్ దీపాలంకారణలతో అలంకరించిన తీరు భక్తులను ఆకట్టుకుంది. పల్లకి సేవ,హారతులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.స్థానికులు మరియు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## సంక్రమిక అసంక్రమిక వ్యాధులపై అవగాహన

### - డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు వెంకటరమణ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రజలు సంక్రమిక, అసంక్రమిక వ్యాధులపై అవగాహన కలిగి ఉండి, అలాంటివి సోకకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు వెంకటరమణ తెలిపారు. బుధవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లత్తవరం గ్రామంలో వైద్యాధికారి లక్ష్మీ చందన ఆధ్వర్యంలో ప్రజలకు సంక్రమిక, అసంక్రమిక వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు వెంకటరమణ మాట్లాడుతూ సమాజాన్ని పట్టి పీడిస్తున్న మధుమేహం, అధిక రక్త పీడనం, గుండె జబ్బులు, ముఖ్యంగా స్త్రీలలో రొమ్ము, అండాశయ, గర్భసంచి క్యాన్సర్ లపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మగవారిలో నోటి, ఊపిరితిత్తులు, జీర్ణాశయ, చిన్న, పెద్ద ప్రేగు క్యాన్సర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని



సూచించారు. పలు రకాల క్యాన్సర్ల యొక్క లక్షణాలను వివరించారు. అదేవిధంగా కాలానుగుణంగా సంభవించే కీటక జనిత వ్యాధులైన, అత్యంత ప్రమాదకరమైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, మెదడు వాపు లాంటి వ్యాధులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇలాంటి వ్యాధులన్నీ దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, కావున ప్రజలు దోమలు పెరిగే ప్రాంతాలను నిర్వీర్యం చేయాలని, ముఖ్యంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలందరూ తప్పనిసరిగా ఫ్రైడే డ్రై డే పాటించాలని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ఎం ప్రసాద్ రావు, ఎం ఎల్ హెచ్ పి పవన్ కళ్యాణ్, ఏఎన్ఎం ఎం. చంద్రకళ, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అరుణ, సుజాత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జెడ్ వీరారెడ్డి కాలనీలో రోడ్లు మరమ్మతులు



గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని జెడ్ వీరారెడ్డి కాలనీలో ఎండ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలపై గుమ్మనూరు ఈశ్వర్ స్పందించారు. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో అనుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా బుధవారం కాలనీలో గుంతలు ఉన్న రోడ్లను ఎర్రమట్టితో మరమ్మతులు చేశారు. గత మూడు రోజుల క్రితం గుమ్మనూరు ఈశ్వర్ జెడ్ వీరారెడ్డి కాలనీలో పర్యటించగా కాలనీ వాసులు కాలనీలో రోడ్లు లేక రాకపోకలు ఇబ్బందులు పడుతున్నామని అయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించారు. సొంత ఖర్చులతో ప్రస్తుతం మట్టితో రోడ్లు ఏర్పాటు చేస్తాం అనంతరం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సిమెంటు రోడ్లు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా కాలనీలో నెలకొన్న సమస్యల ను పరిష్కారిస్తామన్నారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడు మృతి



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్: కర్నాటకలోని బళ్లారి సమీపంలో చెరకుంట గ్రామం మలుపు వద్ద ద్విచక్రవాహనం బుధవారం అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లడంతో బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన అజీముద్దీన్ (26) అనే యువకుడు మృతి చెందాడు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన నబిరసూల్, తారమ్మ దంపతుల కుమారుడు అజీముద్దీన్ వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంలో బళ్లారికి వెళ్లాడు. చెరకుంట గ్రామం వద్ద మలుపులో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై బళ్లారి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.



## నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకోండి - ధర్మతేజ

శెట్టూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పర్యటనను విజయవంతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఈ రెండు రోజులు గ్రామాల్లో పర్యటించాలని టీడీపీ నాయకులకు దేవినేని ధర్మతేజ దిశా నిర్దేశం చేశారు. శెట్టూరు మండల కేంద్రంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు టీ ఆర్ తిప్పేస్వామి, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, నగేష్ యాదవ్, సర్పంచులు కుమార్, తిమ్మరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు రంగప్ప చౌదరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో దేవినేని ధర్మతేజ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ నెల 8న కళ్యాణదుర్గంలో నిర్వహిస్తున్న కనకదాసు జయంతి, విగ్రహావిష్కరణ వేడుకలకు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి గ్రామం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చేలా చేసి లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ నాయకుడు ధర్మతేజ తెలిపారు.

## మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న యువ నాయకులు ధర్మతేజ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న భక్త కనకదాసు జయంతి, విగ్రహావిష్కరణ కోసం మన పట్టణానికి విచ్చేస్తున్న ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్ల గురించి కనకదాసు సర్కిల్లో ఆర్డీవో వసంత్ బాబు, డీఎస్పీ రవిబాబు, దేవినేని ధర్మతేజ మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా కమల మల్లేశ్వరస్వామి గుడిలో శివలింగాన్ని దర్శించుకున్న జడ్జి సాధుబాబు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలో వెలసిన అతి పురాతనమైన కమల మల్లేశ్వర స్వామి గుడిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివలింగాన్ని దర్శించుకుని సాదు బాబు వారి కుటుంబ సభ్యులు కోనేరులో దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గాజుల హను మంత రాయుడు, సాదు బాబు కుటుంబ సభ్యు లను పులహారాలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంబదూర్ మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, కంబదూర్ ట్రైనీ ఎస్సై సుమన్, ఏ ఎస్ ఐ ఓబుల్ పతి, పోలీస్ సిబ్బంది, గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లి రాజా, జూల నాగరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగడి సరుకుగా విద్యుత్ ఆపరేటర్ పోస్ట్..

➤ మొదటి పేజీ తరువాయి

ఎలాగైనా.. ఆ పోస్ట్ దక్కించుకోవాలని ప్రయత్నం చేస్తే.. ఇది కూటమి ప్రభుత్వం. మరి ఎలా.. అని స్థానిక వైసీపీ నేతల బుర్రలకు పదును పెట్టేలా చేశాడు. అసలు ఇదేం పెద్ద విషయమా..? డబ్బులు ఖర్చు పెట్టగలిగితే పార్టీలు ఏమాత్రం పనిచేయవని నిరూపించేశారు. ఇంకేముంది.. చిన్నంపల్లికి చెందిన టిడిపి నాయకులు నియోజకవర్గ నాయకులకు ఏం చెప్పారో తెలియదు కానీ.. సజ్జల కాలవకు చెందిన వైసిపి నాయకుడిగా చెప్పుకొనే ఒక రెడ్డికి తాటిచెర్ల సబ్ స్టేషన్ లోని ఆపరేటర్ పోస్ట్ వచ్చేలా చేశారు. మరైతే.. రూ. 10 లక్షల లో ఎవరి వాటా ఎంత.. పార్టీల కోసం ప్రాణాలకు తెగించి మరి పనిచేసిన నిజమైన కార్యకర్తలు ఈ విషయాన్ని ఎంత సీరియస్ గా తీసుకుంటున్నారు.. ఇలాంటి ఆసక్తికర అంశాలతో మరో కథనం పాఠకుల ముందుకు తీసుకురాబోతున్నాం.

## వైభవంగా శ్రీ రామేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర దేవాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. బుధవారం ఉదయం శ్రీ రామేశ్వర ఆలయంలో 5:30 గంటలకు కలశపూజ, గణపతి అభిషేకము, శ్రీ పార్వతి పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శ్రీ గౌరీ దేవి అమ్మవారి ఉత్సవిగ్రహానికి ఆలయం ప్రాణాంగములో కళ్యాణ కట్టపై ఏర్పాటు చేసి, అమ్మవారికి పూజలు నిర్వహించి, పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, సాయంకాలం 6గంటలకు కార్తీక దీపోత్సవం, 6:30గంటలకు కార్తీక జ్వాలా తోరణం కనుల పండుగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కార్యక్రమాల్ని తిలకించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. రాత్రికి మహిళా భక్తులచే పారాయణ కార్యక్రమం, మంగళహారతి నిర్వహించారు. శ్రీ గౌరీ దేవి పూజలు రోజు ఒక అలంకరణతో విశేష పూజలు నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు.






## విద్యుత్ భద్రత పై అవగాహన శిక్షణ కార్యక్రమం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని బుజ్జయ్య ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఏడి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుత్తి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ పిళ్లై,ఏపీటీఎస్ సీఐ విశ్వనాథ్ హాజరయ్యారు. ప్రసంగిస్తూ, విద్యుత్ శాఖలో భద్రతా నియమాల అనుసరణ అత్యంత కీలకమని, సిబ్బంది భద్రతే సంస్థకు ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి విధుల్లో నిర్లక్ష్యాన్ని వీడి, నియమావళిని పాటించి, రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అనంతరం, ఏ.పీ.టీ.ఎస్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తాడిపత్రి సబ్ డివిజన్‌లో నమోదైన విద్యుత్ ప్రమాదాలు, వాటి వల్ల సిబ్బందికి కలిగే ఇబ్బందులు, మరియు సంస్థపై పడే ఆర్థిక భారం గురించి వివరించారు. అలాగే, రక్షణ పరికరాల వినియోగం, మెడికల్ కిట్ అందుబాటు, ఎల్. సి ప్రోటోకాల్, ప్రమాద భీమా వివరాలు, ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు అందే పరిహారం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల్లో విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో రూపొందించిన ఎలక్ట్రికల్ సేఫ్టీ అవేరనెస్ వీడియోలను ప్రదర్శించి, అవి ప్రజల్లోకి విస్తృతంగా చేరేలా సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం కమర్షియల్ విభాగం ఏ డి ఈ 33/11 కే వి సబ్ స్టేషన్లలో ఉన్న పరికరాల పనితీరు, వాటి సరైన వినియోగం, షిఫ్ట్ విధుల్లో పాటించాల్సిన జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ ఏడిఈ రామకృష్ణ, తాడిపత్రి, ఏడిఈ వసంతయ్య,ఏఈఈ లు, ఏపీ టీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణస్వామి వ్రతం



**పామిడి మేజర్ న్యూస్ :** మండలంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవా రం పామిడి పట్టణంలోని అనఘాత్రేయ దత్త పాదుక క్షేత్రంలో వందలాది మంది భక్తులు నిష్టాగరిష్టులై భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంను వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పురోహితుడు అమరేంద్రస్వామి పాతఃకాలంనే దత్తాత్రేయ, అనఘాదేవి, కార్యసిద్ధి ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అభిషేకం,అర్చనలు నిర్వహించారు. మహా మంగళహారతి కావించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమం టిడిపి మండల నాయకులు ఆలయ ప్రధానకార్యదర్శి ఎంహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడినది.


## కన్నుల పండువగా లక్షదీపారాధన



**పామిడి, రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలోని భోగేశ్వరస్వామి, చెన్నకేశ వ స్వామి, అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం ఆలయాలలో బుధవా రం కార్తీక పౌర్ణమిని పురస్కరిం చుకొని లక్షదీపారాధన వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో అర్చకులు స్వాముల వారికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు దీపాలు వెలిగించారు. ఆయా ఆలయా లు దీపాల అలంకర ణలో కనువిందు చేశాయి. భోగేశ్వరస్వామి ఆలయంలో రాత్రి జ్వాలాతోరణం ఎం తగానో ఆకట్టుకుంది. ఆయా ఆలయాలు శివనామస్మరణలతో మారుమ్రోగాయి. భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి దేవాలయం నందు కార్తీక మాసం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం దేవాల యమునకు వేల సంఖ్యలో భక్తులు వచ్చి శ్రీ స్వామివారికి పంచామృతాభిషేకాలు మరియు కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. అలాగే ఆలయానికి వచ్చిన భక్తులకు గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయ రాం, గుంతకల్లు టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు స్వామివారి సేవలో పాల్గొని ఆలయమునకు వచ్చిన భక్తులకు వీ రు సొంతంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. అలాగే స్వా మివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకుని వచ్చి ఆలయ మండపం నందు వేయించేసి పూజా కార్యక్రమాలు చేయడం జరిగినది. అలాగే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తిక దీపాలను వెలిగించి స్వామివారి సేవలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

## ఫ్యాక్షనిజాన్ని పెంచి పోషించింది కేతిరెడ్డి పెద్దారెడ్డి

▸▸ మొదటి పేజీ తరువాయి

యాడికి మండలం వెంగన్నపల్లె గ్రామంలో గత నెలరోజుల క్రితం వైసీపీ వాళ్ళ టీడీపీ వారి మీద కొడవలి తో దాడి చేస్తే 307 కేసు నమోదు అయినా కూడా 10 మంది ముద్దాయిలలో ఒక్కరిని కూడా ఇంత వరకు అరెస్ట్ చేయలేదు. మమ్మల్ని ఇంత వరకు అరెస్ట్ చేయలేదు అని వైసీపీ వారు కవ్వింపు చర్యలు చేసిన కారణంగానే వెంగన్నపల్లి లో ఈ రోజు జరిగిన సంఘటన....మేము గొడవ చేసినామని అంటున్నారే పాతకోటలో మేము ప్రచారనికి వెళ్తే అక్కడికి వచ్చింది మీ దగ్గర ఉన్న రౌడీషీటర్లు, డబల్ మర్డర్ చేసినవాళ్లు గంజాయి, బెట్టింగ్, ప్రోత్సహించినవాళ్లును నీ దగ్గర పెట్టుకొని కోటి సంతాకాల పేరుతొ వీళ్లందరిని అక్కడకి పంపించి గొడవలు సృష్టిస్తున్నావు. పోలీస్ వారికి మేము నమస్కరించి అడగడం ఏమంటే ఈ తిమ్మంపల్లి రౌడీలను తాడిపత్రి నుండి వెళ్లగొట్టండి, లేదంటే రాబోవు రోజులలో ఇంకా పెద్ద ఎత్తున అల్లర్లు జరిగే అవకాశం ఉంది అని తెలుపుతు న్నాము. ఇప్పటికైనా పెద్దారెడ్డి నీ ఫ్యాక్షన్ బుద్దులు తగ్గించుకో కుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని కౌన్సిలర్స్ హెచ్చరించారు.

## సభా వేదిక వద్ద ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

### మరింత వేగంగా విద్యుత్ స్తంభాలు మార్చండి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న భక్త కనకదాసు జయంతి, పట్టణంలో ఏర్పాటు చేసిన కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పర్యటన కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆర్డీఓ, డీఎస్పీ, విద్యుత్ ఎస్ ఈ, మున్సిపల్ కమీషనర్ వివిధ శాఖల అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పరిశీలించారు. పర్యటనకు రెండు రోజులే ఉన్నాయని విద్యుత్ అధికారులు స్థంబాల మార్పు, విద్యుత్ లైన్లు ఏర్పాటు పూర్తి చేయాలని, అలాగే రోడ్డు పక్కన ఉన్న మట్టి చదును చేసి ఎక్కడా కూడా గోతులు లేకుండా చూడాలని, పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా కనకదాస సర్కిల్ నుంచి పట్టణంలోని ప్రధాన సర్కిళ్లలో బండ్లు, ఇతర వాహనాలు నిలబడకుండా చూడాలని ఏర్పాట్లన్ని పకడ్బందిగా చేయాలని ఎక్కడా కూడా నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు. ముఖ్యంగా కనకదాస సర్కిల్లో పనులు వేగంగా చెపట్టాలని సభా వేదిక వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

### ధర్మా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్

### ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ధర్మా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రధాన కార్యదర్శి వీరాంజనేయు లు రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని మంగళగిరి పార్టీ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు గుంతకల్లు నియోజకవర్గంలోని వివిధ ప్రజా సమస్యలపైన విన్నవించడం జరిగింది.

## కోటి సంతకాలతో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం అడ్డుకుంటాం

### అప్పులు తెచ్చి ఏం అభివృద్ధి చేశారు : మండల వైసీపీ నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక వైసీపీ నాయకులు నాయకులు శ్రీనివాస్ ఇంట్లో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ వైసీపీ పార్టీకి పని పాట లేదని మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేస్తే విద్యార్థులకు ఎలాంటి నష్టం లేదని టిడిపి నాయకులు అనడం ఎంతవరకు సమంజసంన్నారు. మెడికల్ కాలేజీలు కేంద్ర ప్రభుత్వం, నాబార్డ్ నిధులతో నిర్మించి దాని ప్రైవేట్ వారికి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పుడు వైసీపీ పార్టీ పీపీపీ విధానం గురించి ప్రజలకు తెలియజేస్తున్నామని, గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం అప్పులు చేస్తే ఆంధ్ర రాష్ట్రం శ్రీలంక అవుతుందన్నారు, ఇప్పుడు మీరు 17నెలలోనే 2లక్షల 20 కోట్లు అప్పు తెచ్చి ఏం చేశారు అని అన్నారు. కనీసం సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలను నెరవేర్చారా అది లేదన్నారు, మహిళకు రూ.1500లు నెలకు, నిరుద్యోగ భృతి రూ.3000లు, బీసీలకు 50 సంవత్సరాలు పింఛన్లు ఇస్తామన్నారు. ఇచ్చారా అది లేదు, అమ్మ ఓడి కింద జగన్ వెయ్యి రూపాయలు అభివృద్ధి పనుల కోసం కట్ చేస్తే జగన్ జోబిలోకి పోయిందన్నారు, మరి మీరు ఇప్పుడు 2000 రూపాయలు కట్ చేశారు ఎవరు జోబిలోకి పోయాయి అన్నారు, కూటం ప్రభుత్వంలో 17 నెలలో 60 సంవత్సరాల దాటిన ఒకరికైనా పింఛన్ ఇచ్చారా, ఒక రేషన్ కార్డు ఇచ్చారా, ఇల్లు లేని వారికి ఇల్లు ఇచ్చారా, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రెండు సంవత్సరాలుగా 5000 మాత్రమే ఇచ్చారన్నారు. అదే వైసిపి ప్రభుత్వంలో సచివాలయం నిర్మాణాలు, జగనన్న కాలనీలైతేనేమి, బీటీ రోడ్లు అయితేనేమి, నాడు నేడు కింద పాఠశాల అభివృద్ధి అయితేనేమి ఇవన్నీ అభివృద్ధి కాదా అన్నారు. కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు 10వేలు ఇస్తామన్నారు వాలంటీర్లని తీసేశారు, ఇదా మీ అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, కన్వీనర్ మచ్చన్న, మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు పురుషోత్తం రాజు, గ్రామ కమిటీ కన్వీనర్ పూల ప్రసాద్ గ్రామ కమిటీ కార్యదర్శి పాల తిప్పేస్వామి ఎస్టి సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ నాయకులు తిమ్మారెడ్డి, ఎర్రి స్వామి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఖాతాలో రూ.2.92లక్షలు మాయం చేసిన సైబర్ కేటుగాళ్ళు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మండలంలోని బాల వేంకటాపురం గ్రామానికి చెందిన దాసరి నాగార్జున రైతుకు చెందిన రూ.2.92లక్షలు సైబర్ నేరగాళ్ళు మాయం చేసారు. ఉలిక్కి పడ్డ రైతన్న సైబర్ పోలీసులను ఆశ్రయించారు. పంట విక్రయం చేయగా వచ్చిన పంట డబ్బులు ఒక్కసారిగా సైబర్ నేరగాళ్ళు కొట్టి వేయడంతో రైతన్న కన్నీరు మున్నీరయ్యారు.

## ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు బహిరంగ వేలం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వారి ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, పట్టణంలో వివిధ నేరముల్లో స్వాధీనం చేసుకున్న 10 వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించబడును. వేలం నందు పాల్గొను వారు వారి యొక్క ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ జిరాక్స్ లు తీసుకొని గురువారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, వద్దకు వచ్చి డిపాజిట్ రూ.3000లు కట్టి ఎంట్రీ పాస్ పొందవలెను. వేలంలో తీసుకున్న వాహనాలకు ఆ రోజే మొత్తం డబ్బును జీఎస్టీ 18%ను చెల్లించి వాహనాలను తీసుకొని పోవలసిందిగా తెలపడమైనది.

## కళ్యాణమంటపం నిర్మించాలని ఎమ్మెల్యే అమిలినేనికి వినతిపత్రం అందజేసిన చేనేత కార్మికులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో కుర్ని దైవాచారం (చేనేత) కార్మికుల కోసం పట్టణం లో స్థలం కేటాయించి కళ్యాణమం టపం నిర్మించాలని, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని కలిసి వినతిపత్రం అందజేసిన చేనేత కార్మికులు నియోజకవర్గంలో అన్ని కులాల వారికి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేస్తున్నా రని, పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని ఉన్నామని మా చేనేతలను కూడా అభివృద్ధి పథంలో నడపాలని అందుకు స్థలం కేటాయించి కళ్యాణమంటపం నిర్మాణానికి సహకరించాలని విన్నవించారు.

# ఎన్ని రోజులు ఇలా ఉంచుతారు..?

## అధికారుల తీరుపై పట్టణవాసుల బేజారు..



పనులు పూర్తి చేయకుండా వదిలివేసిన డ్రైనేజీ కాలువ ..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా అభివృద్ధి పనులు చేపట్టిన అధికారులు పట్టణంలో వర్షపు నీరు సజావుగా వెళ్లడానికి మరమ్మత్తు నిమిత్తం కాలువ పనులు చేపట్టి పూర్తి చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలోని హనుమాన్ కూడలిలో వారం రోజులు క్రితం డ్రైనేజీ కాలువను శుభ్రం చేయడానికి జెసిపి యంత్రం ద్వారా ఒకవైపు కాలువపై ఉన్న బండలను తొలగించారు. వారం రోజుల నుంచి ఎలాంటి పనులు చేపట్టకుండా తిరిగి మంగళవారం అరకొరగా కాలువ త్రవ్వి అందులోని మట్టిని రహదారిపై వేసి వదలివేశారు. బుధవారం మధ్యాహ్నం పట్టణంలో మోస్తారు వర్షం కురవడంతో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున వర్షపు నీరు ప్రవహించి కాలువలోకి వెళ్ళింది. ప్రధాన కూడలిలో కాలువను త్రవ్వి వదలివేయడంతో ద్విచక్ర వాహనదారులతోపాటు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జయంతి వేడుకలు ప్రారంభం లోపు పనులు పూర్తి చేయించాల్సిన అధికారులు వారం రోజుల క్రితం కాలువ త్రవ్వి అలాగే వదలవేయడం పట్ల అధికారుల తీరుపై పట్టణవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిపై ఇలా ఎన్ని రోజులు ఉంచుతారని ప్రశ్నిస్తున్నారు.

# భైరవానితిప్ప ప్రాజెక్టును సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ ఆరూర



ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకుంటున్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ ఆరూర

గుమ్మఘట్ట,మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండల పరిధిలోని ఉన్నటువంటి భైరవని తిప్ప ప్రాజెక్టును బుధవారం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ ఆరూర , సందర్శించారు మండలానికి మొదటిసారిగా వస్తున్నటు వంటి కలెక్టర్ . మండల పరిధిలో ఉన్నటు వంటి భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ ను కలెక్టర్ డిఈ గీతలక్ష్మి, ఏ ఈ హరీష్,ఎమ్మార్వో రజాక్ వలి ,ఎస్ఐ ఈశ్వరయ్య, తో పాటు సందర్శించి ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారుగా ఈ ప్రాజెక్టు సామర్థం 12000 ఎకరాలు సాగునీటి ద్వారా రైతులకు ఉపయోగ కరంగా ఉన్నదని భైరవాణి తిప్ప ప్రాజెక్టు కర్ణాటక ప్రాంతంలోని వర్షాలు సమృద్ధిగా కురిస్తే ప్రాజెక్టుకు వరదనీరు చేరుకొని అయరట్టు రైతులకు సాగునీటిని సరఫరా చేయడం జరుగుతున్నది ఈ విధంగా గత కొన్ని సంవత్సరాలుగా ఆయకట్టు రైతులు సాగునీటి ద్వారా పంటలు పండించు కుంటున్నారు డి ఈ గీతలక్ష్మి , ఏ ఈ హరీష్ ఎమ్మార్వో రజక్ వలి, వివరించారు.ఈ ప్రాజెక్టుకు సందర్శకులు కూడా కర్ణాటక ప్రాంతం నుంచి ఆంధ్ర ప్రాంతం నుంచి అనేక మంది ఇక్కడికి చేరి వస్తారు రవాణా సౌకర్యం లేనందువల్ల సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు అని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు ప్రాజెక్టు యొక్క వివరాలు అధికారులు డి ఈ గీత లక్ష్మి, ఏ ఈ హరీష్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఈశ్వరయ్య, ఎమ్మార్వో రజక్ పల్లి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్ ఎస్ ఎల్ కార్యనిర్వహ కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ విఆర్ఓ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం, పరిశుభ్రతపై ఎన్ఎస్ఎస్ విద్యార్థుల అవగాహన




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగర శివారులోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ విద్యార్థులు బుధవారం మూడవరోజు మదిగుబ్బ గ్రామంలో స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నాటి నీరు పోశారు. మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి పాఠశాల విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణంలోని పరిసరాలను శుభ్రం చేసి.. బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 పిఓ ఆంజనేయులు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి చిరునామా అనంత..

## నంగనాచి 9 నెంబర్ల మాజీ ఎమ్మెల్యే ఖబడ్దార్.. మధు అల్టిమేటం..

**ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి మాట్లాడితే.. నీ అవినీతి చిట్టా విప్పుతాం..**

**క్యాడర్ ని నాశనం చేసిన నీవు.. ప్రజాప్రతినిధా ?**

**కుల మత రాజకీయాలు చేసేది నీవే..**

**టిడిపి నాయకులు నలుబోలు మధు రాయల్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు నలుబోలు మధు రాయల్ ఎద్దేవా చేశారు. బుధవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నలుబోలు మధు రాయల్ మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ లోకల్ కాదంటూ వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. అనంతపురం అసెంబ్లీ నియోజవర్గంలో గెలిచిన వాళ్ళందరూ కూడా నాన్ లోకల్ అని, అందులో ఇద్దరే ఇద్దరు ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ మాత్రమే లోకల్ అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంత.. నీ చుట్టూ ఉన్న వ్యక్తులు ఏ ఒక్కరూ లోకల్ కాదని, ఎక్కడ నుండో వచ్చి ఇక్కడ ఉన్నవారిని శాసించే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. అప్ప.. అప్ప.. అంటూ నీ పక్కన ఉన్న కదిరి నుండి వచ్చిన చింతా సోము రెండుసార్లు నగర అధ్యక్షులుగా ఎన్నికయ్యాడు.. అతనికి ఏమి అర్హత ఉందని ఈ పదవి కట్టబెట్టారని ప్రశ్నించారు. రాయచోటికి చెందిన రాజాసాబ్ రమేష్ గౌడ్.. నీకు ఏం అర్హత ఉందని ఇక్కడ ఉద్యోగాలు, కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇప్పిస్తూ వారి నుండి కమిషన్లు తీసుకోమని నీకు ఎవరు చెప్పారు.. నార్పలకు చెందిన సత్యనారాయణ రెడ్డి నాన్ లోకల్ కాదా.. దామోదర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి వీళ్లంతా కూడా ఎవరో చెప్పాలని ఎమ్మెల్యే అనంతకు సవాల్ విసిరారు. ఎక్కడి నుండో వచ్చి ఇక్కడ రాజకీయాలు చేస్తారా.. మీరా మా ఎమ్మెల్యే దగ్గుబాటి గురించి మాట్లాడేది.. ఎమ్మెల్యే దగ్గుబాటిపై మాట్లాడే అర్హత మీకు ఏమి ఉందని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యేకి హంద్రీనీవా, కృష్ణా జలాలు అంటే ఏంటో కూడా అర్థం తెలియదని పేర్కొన్నారు. హంద్రీనీవాకు 2,300 క్యూసెక్కుల నీరు కాదు వచ్చేది.. 3800 క్యూసెక్కుల నీరు వస్తాయనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంతకు దాదాపు 400 ఎకరాల భూమి అక్రమంగా సంపాదించి కూడబెట్టుకున్నారని ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ తెలిపారన్నారు. రూలింగ్ ప్రభుత్వంలో ఉండి కూడా మేము న్యాయంగా వెళుతున్నా.. వైసిపి నేతలే మమ్మల్ని రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారన్నారు. అప్పట్లో దివాకర్ రెడ్డి పుణ్యమా అని ఎంపీగా గెలుపొందావని, మాజీ ఎమ్మెల్యే అనంత తనకు సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పుకోవడం నీకే చెల్లుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంతకు ఎంపీ పెన్షన్, ఎమ్మెల్యే పెన్షన్ వస్తుంది కదా అది చాలదా.. కూటమి ప్రభుత్వంలో వృద్ధాప్య పింఛన్ ఇస్తే కూడా తీసుకునే విధంగా మాజీ ఎమ్మెల్యే తయారయ్యారన్నారు. అప్పట్లో అనంత వెంకట రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తే.. తనకు ఇవ్వకుంటే పురుగుల మందు తాగి చస్తానంటూ తండ్రిని బెదిరింపులకు గురిచేసి ఎంపీ టికెట్ దక్కించుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశాల్లో సమస్యల పైన ప్రశ్నించమంటే వైసీపీ కార్పొరేటర్లు ప్రజాపాలన పక్కదారి పట్టించేందుకు కూటమి ప్రభుత్వంలో ఉదయమే వైన్ షాపులు తెరిచి మద్యాన్ని అమ్మకాలు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతోందని కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతారు. మా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పరిశ్రమలు నెలకొల్పి ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అలాంటి వ్యక్తిపై ఇలా దుష్ప్రచారాలు చేయడం తగదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే దగ్గుబాటి దాదాపు 50 వేల రూపాయల వరకు తన సొంత డబ్బు ప్రతిరోజు ఖర్చు చేస్తుంటాడని తెలియజేశారు. ఇలాంటి వ్యక్తిని పట్టుకుని అవినీతి ఆరోపణలు వేయడం తగదన్నారు. బియ్యంలో వాటా ఉందంటారు.. చికెన్ అమ్మకాలలో వాటా ఇవ్వాలని అంటారు. అన్ని వ్యాపారాలు వైసీపీ నాయకులు, రెడ్లే కదా చేసేది.. మరి వారిని ధైర్యంగా ముందుకు వచ్చి తెలియజేయాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు జోగి రాజేంద్ర, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# ఓం శివోహం...

▸▸ మొదటి పేజీ తరువాయి





నగరంలోని పలు ఆలయాలలో సత్యనారాయణ వ్రతాలు, జ్వాల తోరణాలతో ఆలయాలు తేజోమయమయ్యాయి. శ్రీ శృంగేరి శంకర మఠంలో ఉసిరి చెట్టు కు పూజలు నిర్వహించి, భక్తుల లక్ష ఒత్తుల దీపోత్సవం నిర్వహిం చారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ హెడ్ సత్యప్రసాద్, మేనేజర్ మోహన్ రావు ఆలయ అర్చకులు పాల్గొన్నారు. శ్రీ శివ బాలయోగి మహరాజ్ ఆశ్రమంలో భక్తులు స్వహస్తాలతో స్వామివారికి అభిషేకాలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు జ్వాలాతోరణం నిర్వహించారు. కార్యక్రమంలో అరవింద, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఒకటో రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో కార్తీక దీపోత్సవాలతో ఆలయం బంగారు మేలితో తేజోమయమైంది. మూడవ రోడ్డులోని బాబా మందిరంలో, వేమన టెలిఫోన్ వల్ల ఉన్న బాబా మందిరంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, కార్తీక దీపోత్సవాలను నిర్వహించారు. హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో అరుణాచలేశ్వరు నికి ఆలయ ధర్మకర్త కార్పొరేటర్ శేఖర్ బాబు, మాజీ కార్పొరేటర్ బిందుప్రియ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్తీక దీపాలను వెలిగించారు.





## ఘనంగా శ్రీ సిద్ధేశ్వర స్వామికి
# కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామి కి కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివరాల్లోకెళితే కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అనగా కార్తీక మాసములో శుక్ల పక్షములో పున్నమి తిథి కలిగిన 15వ రోజు. కార్తీకమాసములో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ కార్తీక పౌర్ణమి అనేది హరి, హారులకు అత్యంత ప్రీతికరమైన మాసం. అన్ని మాసాల్లోను కార్తీక మాసానికి ఒక ప్రత్యేకత కలిగినది అని వేదాలు, పురాణాలు చెబుతున్నాయి. 'శివునికి, విష్ణువునకు ఇద్దరికీ ఎంతో ఇష్టమైన మాసం కావున, కావున మానవాళికి వారిద్దరిని కొలిచి తరిస్తే వారి శుభ అనుగ్రహం పొందడానికి తగిన మాసమని దీనికి ఎంతో 'ప్రాశస్త్యం' కలిగినది అని పురాణాలుతెలుపుతున్నాయి. ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్రమైనదే. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. నెలరోజులూ చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి కృత్యాల ఫలితం మరొక ఎత్తు. అందువల్ల అనేక వ్రతాలు, పూజలు, కృత్యాలకు, దైవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనీ పురాణాలు వివరిస్తున్నాయి. అంటూ తెలుపుతూ శ్రీ సిద్దేశ్వర స్వామికి మరియు దొడ్డేశ్వర స్వామికి కార్తీక శుద్ధ పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతులు వెలిగించినట్లు అర్చకులు శివకుమార్ స్వామీజీ మరియు సిద్దలింగేశ్వర స్వామీజీ తెలిపారు. దేవస్థానములో ప్రత్యేక అలంకరణలతో జ్యోతులు వెలిగించి పూజ కార్యక్రమం చేయివిధంగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ చేసినట్లు తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండపై శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి దేవస్థానంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి మూల విరాట్ విగ్రహా నికి సుగంధ ద్రవ్యాలు, వివిధ పుష్పాలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు. ప్రతి యేటా కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి దాత పెయింటర్ ప్రసాద్ స్వామి వారికి పూజా సామాగ్రి అందించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు వన భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఆలయం ఆవరణలో ఉపాల యాల్లో పూలు పండ్లు సమర్పించి, అయ్య ప్పస్వామి సన్నిధానం లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, 46 మంది భక్తులకు అన్నదానం బిక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో శివస్వా ములు భక్తులు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని వేపల కుంట గ్రామంలో సాగు చేసిన వరి పంటను బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్ పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఖరీఫ్ 2025 లో వరి 324 హెక్టార్లలో సాగులో ఉన్నది. ప్రస్తుతం కురిసిన టువంటి వర్షాలకు ముఖ్యంగా సుడిదోమ వచ్చే అవకాశాలు ఎక్కు వగా ఉన్నాయని, సుడిదోమ కనిపించిన వెంటనే దోమ సోకిన ప్రాంతంలో మొత్తం లోపలికి తొక్కి చుట్టూ 200 మీటర్ల వరకు ఆసిఫికెట్ 2 గ్రాములు ఒక లీటర్ కి లేదా ఇమిడాక్లోప్రైడ్ 0.6 మిల్లీలీటర్లు లీటర్ ద్రావణాన్ని కలుపుకొని పిచికారి చేయాలన్నారు. అదే విధంగా రెండు మీటర్లకు ఒకటి పాదులు తొక్కి మడిలో నీళ్లు లేకుండా చూసుకోవాలని, నత్రజని ఎరువులను వాడరాదని, నత్రజని ఎరువుల వాడకం వలన దోమపోటు ఎక్కువగా అవుతుందని, అందువలన నివారణ చర్యలు కచ్చితంగా పాటించాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పూజిత, రాజేష్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా పనిచేద్దాం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించండి
- అధికారులకు ,స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యల పరి ష్కారం కోసం కలిసి కట్టుగా, బాధ్యతాయు తంగా పనిచేద్దామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు సూచిం చారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహిం చిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశా నికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. మండ లంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగు నీరు, వీధిలైట్లు, సీసీ రోడ్లు వంటి ప్రజా సమ స్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికా రులకు సూచించారు. గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువుగా ఉందని ప్రజల నుంచి తనకు పిర్యాదులు వచ్చాయని వాటి పరిష్కారానికి ఒక నెలలోపు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి స్థానిక ఎంపి డిఓకు సూచించారు. పుట్టపర్తి నియోజక వర్గం లో కిడ్నీ వ్యాధి గ్రస్తులు ఎక్కువగా ఉన్నారని, వారి కోసం డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉన్నచోటనే ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేస్తారని ఎమ్మెల్యే పల్లె సింధూర వెల్లడిం చారు. గ్రామాల్లో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు విద్యుత్ అధికారుల నుంచి సరైన సేవలు అంద డం లేదని, ప్రజలు ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామా ల్లో నిరంతరం విద్యుత్ సరఫరా సక్రమంగాల చూడాలని అంతేగా కుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ట్రాన్స్ఫార్మర్లు మంజూ రు చేయాలని ఎమ్మెల్యే సూచించా రు. మండలంలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు గణాం కాలు చెబుతు న్నా యని వీటిని అరికట్టా ల్సిన బాధ్యత మహిళా మహిళ శ్రీ సంక్షేమ శాఖ అధికా రులపై ఉందన్నారు. నిత్యవసర సరుకుల సాపులను అప్పు డప్పుడు అకస్మికంగా తనిఖీలు చేపట్టి రేషన్ సక్రమంగా బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ జరిగేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా తంగేడు కుంట సోత్రీయ భూములకు రైతు వారి పట్టాలు లేక చాలామంది రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు రాయి తీలు అందక రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వీటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత మండల రెవెన్యూ అధికారులపై ఉందన్నారు.మండలంలో మహిళా గ్రామక్య సంఘాల ద్వారా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి మహిళలకు ఆదాయ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని వెలుగు ఏపిఎం రవీంద్ర ఎంఎల్ఏ దృష్టికి తీసుకువ చ్చారు. ఇలాంటి గ్రూపుల ద్వారా గ్రామా ల్లో ఉన్న మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మహి ళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి డిఆర్ డీఏ వెలుగు శాఖ ద్వారా మండలానికి 40 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నా మని, ఇప్పటికే రూ.20 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు ఏపీఎం రవీంద్ర తెలిపారు.గుంతలు లేని రోడ్డుగా తయారు చేయాలన్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై గుంతలు ఎక్కువుగా ఉన్నాయని, వాటిని. మరమత్తులు చేపట్టి గుంతలు లేని రహదా రులుగా మార్చాలని ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి అధికారులకు సూచించారు.అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో సమిష్టిగా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో మంచి ఉద్దేశంతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు రైతులకు అనేక రాయితీ పథకాలను అందజేస్తున్నారని వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులు దానికి ప్రజాప్రతిని ధులపై ఉందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. సమావేశంలో ఎంపీపీ పర్వీన్ భాను,మండల వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ శివ ప్రసాద రెడ్డి, ఈఓఆర్డీ అంజనప్ప , పంచా యతీ రాజ్ జేఈఈ వరప్రసాద్, వ్యవసా య శాఖ ఏం. ఫయాజ్, పట్టు పరిశ్రమ టీ ఏ రెడ్డప్ప , ఉద్యాన శాఖ హెచ్ ఓ లావణ్య, ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈఈ శశికళ, విద్యుత్ ఏ ఈ గౌరీ శంకర్,ఎస్ ఐ మల్లి కార్జున రెడ్డి, సర్పం చులు శంకర్ రెడ్డి, రేణుకా సుధాకర్ భాయి, ఎంపీటీసీ శ్రీనివాసులు ,ఇతర ప్రజా ప్రతినిధులు , కూటమి పార్టీల నాయ కులు మండల టీడీపీ కన్వీనర్ శెట్టివారి జయచంద్ర తది తరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నివారణకు చర్యలు
### కమిషనర్ పగడాల జగన్నాథ్



**మడకశిర, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధి లో ఉన్న వీధి కుక్కల నివారణకు తగు చర్యలు చేపడతామని కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు.. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన బుధవారం జంతు జనన నివారణ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టపర్తి కరుణ అనిమల్ అండ్ నేచర్ సొసైటీ వారి సహకారంతో పట్టణం లో వీధి కుక్కల స్టెరైజేషన్ ద్వారా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించి వీధి కుక్కల వ్యాప్తిని అరికడతామని ఆయన తెలిపారు.అనంతరం స్థానిక వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ అమర్ మాట్లాడుతూ,వెటర్నరీ వైద్యశాల వద్ద యాంటీ రాబిష్ వ్యాక్సిన్ ను ఉచితంగా కుక్కలకు వేయించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వీధి కుక్కలు, పెంపుడు కుక్కలను వెటర్నరీ వైద్యశాలకు తీసుకొచ్చి, కుక్క కాటు వల్ల వచ్చే రాబిష్ వ్యాధి అరికట్టుటకు యాంటీ రాబిష్ వాక్సిన్ తప్పకుండా కుక్కలకు వేయించుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్య అధికారి శృతి, మున్సిపల్ చైర్మన్ చంద్రమౌళి, ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మేరీ, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అండర్ 17 జూడో పోటీలకు విద్యార్థిని పూజ ఎంపిక

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశా లకు చెందిన విద్యా ర్థిని పూజ అండర్ 17 రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక య్యారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో అనంతపురం లో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 17 జూడో విభాగంలో ప్రతిభ చాటి 7, 9వ తేదీన కాకినాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి జూడో పోటీ లకు ఎంపికైనట్లు పీడీ చామంతి, రేఖ తెలి పారు. రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపి కైన పూజాను ఎంఈఓ చలపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరిం చారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# మంత్రి సవితమ్మ అధ్యక్షతన బీసీ కార్పొరేషన్ చైర్మన్ల సమావేశం

### హాజరైన రాష్ట్ర కుంచిటిగా,వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర, మేజర్ న్యూస్:** విజయవాడ గొల్లపూడిలోని బీసీ భవన్ లో బుధవారం బిసి సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అధ్యక్షతన బీసీ కార్పొరేషన్ చైర్మన్ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,ఈ సమావేశంలో ఆదరణ 3.0 పథకం , బీసీల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలపై అదేవిధంగా బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల వంటి అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ఆయా కులాలకు సంబందించిన సమస్యల పైన కూలంకుశంగా చర్చించమన్నారు. ఈ సందర్భంగా కుంచిటిగా వక్కలిగల సంక్షేమం, అభివృద్ధికి సహకరించాలంటూ మంత్రిసవితమ్మ ను చైర్మన్ లక్ష్మీనారాయణ వినతి పత్రం ద్వారా విన్నవించగా ఆమె ఈ అంశం పై సానుకూలంగా స్పందించడం జరిగిందని చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు.. అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవితమ్మ రాష్ట్ర వివిధ కార్పొరేషన్ చైర్మన్ లను సన్మానించారు.



# రైతుల జీవనాధారం కాపాడటమే నా బాధ్యత

**-మంత్రి సత్యకుమార్**
**-రైతుల దీర్ఘకాల సమస్యకు పరిష్కారం**
**- పీఏబీఆర్ డ్యామ్ కుడి కాలువ గేట్లు మరమ్మత్తులకు రూ.29 లక్షల నిధుల మంజూరు.**



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా, అనంతపురం జిల్లాలోని పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్, డ్యామ్ కుడి వైపు హెడ్ స్లూయిస్ గేట్ల అత్యవసర మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ.29 లక్షల నిధులు మంజూరు చేసింది.ఈ ఆమోదం రాష్ట్ర ప్రభుత్వ జలవనరుల శాఖ తరఫున జీవో నెంబర్ 595 ను బుధవారం విడ్యలు చేయడం జరిగింది. పరిపాలనా అనుమతి తో ప్రభుత్వం నీటి నిల్వ సామర్థ్యాన్ని కాపాడుతూ, సాగు నీటిని సమయానికి రైతులకు అందించే దిశగా చర్యలు ప్రారంభించింది.పీఏబీఆర్ డ్యాం అనేది ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు మండలాల రైతులకు జీవనాధారం. అయితే గేట్ల లోపాల కారణంగా గత కొన్నేళ్లుగా సాగు నీటి విడుదల ఆలస్యమవుతోంది. ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకున్న వైద్య విద్య, ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి సత్య కుమార్ యాదవ్ వరుసగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అధికారులను పునరావృతంగా ఆదేశిస్తూ, అవసరమైన సాంకేతిక వివరాలు సేకరించి, నిధుల మంజూరుకు వ్యక్తిగతంగా కృషి చేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్‌కు తక్షణ నిధుల విడుద లకు ఆదేశాలు జారీ అయ్యాయి. యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు ప్రారంభమవుతున్నాయి. పనులు పూర్తయిన వెంటనే కుడి కాలవ ద్వారా సాగునీటి విడుదల చేయడం జరుగుతుంది. ఈ చర్యలతో వేలాది ఎకరాల పంటలకు నీటి సరఫరా సాధ్యమవుతుందని ఆశాభావం రైతుల్లో నెలకొంది.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ "పీఏబీఆర్ డ్యామ్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల వ్యవసా యానికి ప్రాణాధారం. గేట్ల సమస్యల వల్ల సాగు నీరు ఆలస్యం కావడం రైతులకు ఇబ్బందికరమైంది. ఈ పరిస్థితి కొనసాగ కుండా అత్యవసరంగా చర్యలు తీసుకుని రూ.29 లక్షల నిధులు మంజూరు చేయించాం. పనులు త్వరగా పూర్తి చేసి నీటిని రైతుల పొలాలకు చేరేలా చర్యలు తీసుకుంటాం. రైతుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం," అని తెలిపారు.

# అక్షర ఆంధ్ర కార్యక్రమంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**- ఎంపీడీవో సాయి మనోహర్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమములో భాగంగా వాలంటీర్ టీచర్లకు ఒకరోజు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ అక్షర కేంద్రాల నిర్వహణ, వయోజనులకు బోధించే విధానం గురించి వాలంటీర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబీ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బందితో పాటు వాలంటీర్ లు తమ పరిధిలోని అభ్యాసకులకు 2026 సంవత్సరం మార్చి నాటికి ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత గురించి బోధించి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి చేయాలని తెలిపారు. తదుపరి ఏపీవో సుధాకర్ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బంది వాలంటీర్ ల సహకారంతో ధర్మవరం మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. అనంతరం అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ, ఏపీఓ సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, అక్షర ఆంధ్ర వాలంటీర్ లు పాల్గొన్నారు.

## 11, 12, 13వ తేదీలలో నీటి సరఫరా ఉండదు

**- ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : పట్టణములో ఈ నెల 11వ, 12వ, 13వ తేదీలలో అనగా మూడు రోజులపాటు నీటి సరఫరా ఉండదు అని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి అవసరమగు త్రాగునీటిని పార్నపల్లి డ్యాం తంబాపురం నుండి తిక్క స్వామి నగర వద్ద ఉన్న ఫిల్టర్ రేషన్ ప్లాంటుకు పెద్ద మోటర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతున్నదని వారు తెలిపారు. తంబాపురం వాటర్ వర్క్స్ వద్ద ఉన్న మ్యానిఫర్డ్ చాలా సంవత్సరాలు కావడం వల్ల అది దెబ్బతిని చాలా నీరు వృధాగా పోవుచున్నదని తెలిపారు. దాని స్థానంలో కొత్త ఎమ్మెస్ మ్యానిఫర్డ్ తయారుచేసి బిగించడం కొరకు సుమారు మూడు రోజులు పడుతుందని తెలిపారు.

## కార్తికదీపం వెలుగుల్లో శ్రీ రేణుక ఎల్లమ్మ

**మండల వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు...**



రామగిరి మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా ప్రజలు బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే పరిటాల ఇల వేల్పు దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కార్తీకదీపం వెలుగుల్లో శోభాయానంగా ప్రకాశించింది. అలాగే మండలంలో ఉన్న అన్ని శివాలయాల్లో భక్తులు శివనామ స్మరణతో మారు మోగింది . మహిళలు శివాలయంలో కార్తీకదీపం వెలిగించి తమ మొక్కులను తీర్చుకున్నారు.

## తాడిమర్రిలో ఆర్టీవో కొరడా

**నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు భారీ జరిమానాలు**



తాడిమర్రి మేజర్ న్యూస్ : రోడ్డు భద్రతా నిబంధనలను పటిష్టంగా అమలు చేసే దిశగా రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించారు. ధర్మవరం ప్రాంతీయ రవాణా అధికారి రాణి ఆధ్వర్యంలో తాడిమర్రిలో బుధవారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, పర్మిట్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, అధిక లోడు (ఓవర్‌లోడ్), పొగ పరీక్ష (పొల్యూషన్) వంటి కీలక అంశాలపై అధికారులు దృష్టి సారించారు .పత్రాలు లేని వాహనాలు: సరైన డ్రైవింగ్ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు, లేదా భారీ జరిమానా వేశారు నిబంధనలకు విరుద్ధంగా సామర్థ్యానికి మించి లోడును తరలిస్తున్న గూడ్స్ వాహనాలపై కేసులు నమోదు చేశారు.పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ లేని వాహనదారులకు కూడా జరిమానాలు విధించారు

## డ్రైనేజీ మరమ్మతులు త్వరగా పూర్తి చేయండి -ఎమ్మెల్యే



తాడిపత్రి, మేజర్ న్యూస్:డ్రైనేజీ మరమ్మతులు త్వరగా పూర్తి చేయండి అని ఎమ్మెల్యేజేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం రజక కళ్యాణ మండపం పక్కన జరుగుతున్న డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అధికారులకు అండర్ డ్రైనేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి మహోత్సవాలు



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో కార్తీక పౌర్ణమి మహోత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. చిల్లావారిపల్లిలోని శ్రీ కార్తీక కోటేశ్వర స్వామి క్షేత్రంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కొబ్బరికాయలు కొట్టి, దీపాలు వెలిగించి, పరమేశ్వరుని కృపకు ప్రార్థనలు చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని పురాతన శివాలయం, నిడిగల్లు, పిన్నదరి తదితర గ్రామాల శివాలయాలలోనూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సమయాన ఆలయాలన్నీ దీపాలతో ప్రకాశిస్తూ భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. కుటుంబసభ్యులతో కలిసి భక్తులు కార్తీక దీపాలను వెలిగిస్తూ పరమేశ్వరుని ఆశీర్వాదం కోరుకున్నారు.కార్తీకమాస పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏటా తాడిమర్రి మండలంలో ఈ భక్తి వేడుకలు విశేషంగా నిర్వహించడం స్థానిక సంప్రదాయంగా కొనసాగుతోంది. మహిళలు భక్తిశ్రద్ధలతో 365 రోజులు మనసున తలుచుకొని 365 ఒత్తులతో తయారుచేసిన ప్రతిదీపాలను వెలిగించి ఆ శివ పార్వతుల అనుగ్రహాన్ని కోరి ప్రార్థించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపిక..

**హెడ్మాస్టర్ రామ కిష్టప్ప**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** అనంతపురం న్యూ టౌన్ స్కూల్ లో 4వ తేదీ జరిగిన ఎస్.జి.పి జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు అని హెడ్మాస్టర్ రామ క్రిష్టప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూజిల్లా స్థాయి పోటీలలో మెరిసిన విద్యార్థుల లోబాస్కెట్ బాల్ (అండర్ 17): యేసు రత్నం వేదిక: ఏలూరు,నెట్ బాల్ (అండర్ 14): బాబ్జాన్ం వేదిక: వెస్ట్ గోదావరి,నెట్ బాల్ (అండర్17): నాగేంద్ర ం వేదిక: విజయవాడ,నెట్ బాల్ (అండర్19): ఆశోక్ ం వేదిక: వెస్ట్ గోదావరి వేదికలలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు వి. నాగేంద్ర ,విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు ఫర్జానా, శ్రీనివాసులు, లలితమ్మ, సునీ తమ్మ, రామాంజినేయులు, పద్మావతి, రేష్మ, నాగరాజు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ పాయింట్, ఎఫ్ పి షాపులను తనిఖీ

**-ఆర్డిఓ మహేష్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణములోని ఎమ్మె ల్సీ పాయింటును పట్టణంలోని ఎఫ్ పి షాపులను ఆకస్మికంగా ఆర్డిఓ మహేష్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆర్డిఓ తో పాటు తహసీల్దార్ సురేష్ బాబు, సివిస్డిటి, గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి ప్రజా పంపిణీ వ్యవస్థ సమర్థవంతమైన అమలును నిర్ధారించుటకు తనిఖీ చేశారు. ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం బాధ్యతా పద్ధతిని బలోపేతం చేయడం, అలాగే అర్హులైన లబ్దిదారులకు అవసరమైన సరుకులు న్యాయంగా, పారదర్శకంగా, సమయానికి చేరినట్లు చేయడం అని తెలిపారు.

## తురకలపట్నం, కొగిర గ్రామాలలో "పొలం పిలుస్తోంది"



**రొద్దం, మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా తురకలపట్నం మరియు కొగిర గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి, మొక్కజొన్న, కంది పంటలలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం వరి పిలకల దశలో ఉండగా ఆకుముడత పురుగు తక్కువ స్థాయిలో కనిపించినట్లు అధికారులు తెలిపారు. దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు మరియు కందిలో ఆకుముడత పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 1.5 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. తురకలపట్నం రైతు సేవా కేంద్రంలో జిప్సం అందుబాటులో ఉందని కావలసిన రైతులు జిప్సం ను వేరుశనగ, పండ్ల తోటలు, ఉద్యాన పంటలకు ఉపయోగించుకోవాలని వ్యవసాయాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్ మరియు రైతు సేవ కేంద్రం అధికారులు నవీన్, భాను శ్రీ పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలు ప్రారంభం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు లోని సచివాలయం -3, సంజీవరాయ పల్లి నుండి బుధవారం పాత చామలపల్లి గ్రామం లోకి మార్చడం జరిగింది. ఆదేపల్లి, తండా, కొత్తచామలపల్లి, పాతచామలపల్లి గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి సావిత్రమ్మ మాట్లాడు తూ 5 గ్రామాల ప్రజల అభ్యర్థన మేరకు సచివాలయాన్ని పాత చామలపల్లి గ్రామానికి మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సావిత్రి సచివాలయం సిబ్బంది, చిలమత్తూరు జనసేన పార్టీ మండల కన్వీ నర్ చిన్న ప్రవీణ్, టిడిపి నాయకులు సాగునీటి సంఘం అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, చంద్రమోహన్, శ్రీనివాసులు, ప్రవీణ్ రెడ్డి, రాజేష్ రెడ్డి, కంసలహరి, నాగచారి, వెంకటస్వామి, భాస్కర్, కదిరప్ప, శ్రీనా, నారాయణ స్వామి శేఖరప్ప, బాలాజీ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయం

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రమిదలు వెలిగించి పూజలు చేసిన మహిళా భక్తులు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శివాలయంకు మహిళా భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. శివాలయంలో పాటు ఖాద్రీ నృసింహాలయం, సైదాపురం ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలోని శివాలయంలోనూ మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఉదయం 5గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మహిళా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. మహిళలు ఉపవాస దీక్షలతో ఆలయాలకు చేరుకొని ప్రమిదలు వెలిగించి, ఆపై పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక పౌర్ణమి అంటే.. మహిమాన్వితమైనదని,ఈ రోజు శివాలయంలో రుద్రాభిషేకం చేయించినా వారికి సంపదలు దరి చేరుతాయని భక్తుల విశ్వాసం. మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు, కుంకుమ, పుష్పము, తాంబూలాలతో పాటు ప్రమిదలు వెలిగించి పూజలు నిర్వహిస్తే అష్టైశ్వరాలు కలుగుతాయని, సంవత్సరమంతా శివానుగ్రహం ఉంటుందని మహిళల నమ్మకం. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శివాలయం వద్ద క్యూలైన్లను సైతం ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టారు.

# తలుపులలో హెూటల్ నిర్వాహకుడి పై దౌర్జన్యం

**- మంది మార్బలంతో దండేత్తిన ప్రైవేట్ వైద్యుడు**

**- హెూటల్ యజమానికి మద్దతుగా నిలిచిన మండల ప్రజలు, సిపిఐ నాయకులు**



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** తలుపుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్కార్ టీ స్టాల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఆ హెూటల్ యజమాని పై జైపాల్ రెడ్డి, అతని భార్య, తురకవాండ్లపల్లికి చెందిన బావాజీ పాటు నలుగురు అన్నదమ్ములు, మరో 15 మంది బుధవారం ఉదయం జెసిబి, 4 ట్రాక్టర్లు, తన అనుచరులతో తరలివచ్చి ఈ స్థలం తాను కొనుగోలు చేశానంటూ టీ స్టాల్ హెూటల్ కూల్చివేయడానికి చేయడానికి సిద్ధపడ్డాడు. స్థానికులు, హెూటల్ నిర్వాహకుడు ఖాజాపీర్, తాహెరా, వారి కుమారుడు బావాజీ టీ స్టాల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇది తమకు తాత ముత్తాతల సంక్రమించిన ఆస్తిగా వారు పేర్కొన్నారు. అయితే అన్నమయ్య జిల్లాకు చెందిన ప్రైవేట్ వైద్యుడు జయపాల్ రెడ్డి ఉపాధి కోసం తలుపులకు వచ్చి క్లినిక్ పెట్టుకున్నట్లు తెలిపారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా జైపాల్ రెడ్డి ఖాజా పీర్ ఆస్తిని కాజేసేందుకు కుట్ర పన్నినట్లు మండల కేంద్ర వాసులు ఆరోపిస్తున్నారు. బుధవారం ఒక్కసారిగా జైపాల్ రెడ్డి, ఆయన భార్య, అనుచరులు ట్రాక్టర్, జెసిబి లతో హెూటల్ ను కూల్చివేసేందుకు దండెత్తి రావడంతో బాధితులకు మండల కేంద్ర వాసులు, సిపిఐ నాయకులు అండగా నిలిచారు. ఖాజాపీర్ కు ఈ స్థలం వారి పూర్వీకుల నుంచి వచ్చిందని, అలాంటి స్థలాన్ని లాక్కోవడానికి చూస్తే తీవ్రంగా అడ్డుకుంటామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందే ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. కాగా ఎలాగైనా ఈ హెూటల్ కూల్చి వేస్తానని.. తనకు రాజకీయ అండదం డలు ఉన్నాయని, ఎవరు అడ్డుపడినా కూల్చడం ఖాయమంటూ జైపాల్ రెడ్డి పదేపదే పేర్కొంటు న్నారని మండల కేంద్ర ప్రజల ఆరోపణగా ఉంది. పోలీస్ అధికా రులు స్పందించి ఖాజా పిర్ కుటుంబానికి అండగా నిలవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా నుంచి ఇక్కడికి ఉపాధి కోసం వచ్చి తమ ముందే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడడం ఏమిటంటే మండల ప్రజలు జైపాల్ రెడ్డి తీరును ఎండగడుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఈశ్వరయ్య, ఆనంద్ బాబు, రమణ పేపర్లు ఉన్నారు.




## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**తలుపుల, మేజర్ న్యూస్ :** మండలంలోని పులి గుండ్లపల్లి, ఒదులపల్లి గ్రామాలలో బుధ వారం మండల వ్యవసాయాధికారి పి. నాగమధుసుధన్, వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో భాగంగా మొదటగా రెండు ఎకరాలలో వరి సాగు చేస్తున్న రైతు బత్తిని భాస్కర్ పొలాన్ని పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం వరి గింజ నిండే దశలో ఉండి అక్కడక్కడ కాండంతొలుచు పురుగు, కంకి నల్లి, అగ్గి తెగులు ఉండడం గమనించి, దీని నివారణకై కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా./ లీ లేదా ప్రొఫినోఫాస్ 2 ఎం ఎల్/లీ, ట్రై సైక్లోజోల్ 75% 1గ్రా./లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని సూచించారు. అలాగే ఒదులపల్లి గ్రామంలో సాగు చేస్తున్న వేరుశనగ ( రబీ ), మినుము ( లేట్ ఖరీఫ్) పంట లను ఆయా రైతులు బాలు నాయక్, మోహన్, కృష్ణ, రైతు సేవా కేంద్ర సిబ్బందితో పొలాలను పరిశీలిం చడం జరిగింది.



## బాలయ్య ఆదేశంతో ప్రమాదానికి గురైన విద్యార్థినికి సహాయం

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపూర్ రూరల్ మండలం కిరికెర పంచాయితీ వీవర్స్ కాలనీలో ఆరవ తరగతి విద్యార్థిని మేఘన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పి.ఏ శ్రీనివాసులు, మంగేష్‌లు చెరో 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.ఏ బాలాజీ, మండల కన్వీనర్ రాము, ఆనంద్ పాల్గొన్నారు.

## ఉలవలు కావాల్సిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి.. ఏవో

**తలుపుల, మేజర్ న్యూస్:** ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకుని రైతుల కోసం ప్రభుత్వం సబ్సిడీ ధరతో ఉలవలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి నాగ మధుసూదన్ తెలిపారు. బుధ వారం మీడియాతో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తలుపు ల మండలానికి 720 క్వింటాళ్ల ఉలవలు మంజూరు అయ్యాయని, సాగు చేయ దలచిన రైతులు వారి సమీపంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకో వాలని తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకా శాన్ని సద్వినిగం చేసుకోవాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు చేసిన మహిళా భక్తులు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కార్తీక మాస పౌర్ణమిని పురస్కరించు కొని మండల కేంద్రంలోని శివాలయాల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో ఉదయం నుంచి పూజలు నిర్వహించారు.కార్తీక మాసంలో నది స్నానం, దీపారాధన ఇవన్నీ కూడా విశేష ఫలితాలను తీసుకువస్తాయి. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఆ రోజున గంగా స్నానాలకు ఎంతో పవిత్రత ఉంది. కార్తీక పౌర్ణమి నాడు చాలా మంది 365 వత్తులతో దీపాన్ని వెలిగిస్తారు.కార్తీక పౌర్ణమికి విశిష్టత చాలా ఉంది. కార్తీక పౌర్ణమి నాడు భక్తిశ్రద్ధలతో వ్రతాలు, నోములు చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుంది. అలాగే కార్తీక మాసంలో నది స్నానం, దీపారాధన ఇవన్నీ కూడా విశేష ఫలితాలను తీసుకువస్తాయి. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఆ రోజున గంగా స్నానాలకు ఎంతో పవిత్రత ఉంటుందని భక్తుల నమ్మకం కార్తీక పౌర్ణమి గంగానదిలో స్నానం చేస్తే సకల పాపాలు తొలగిపోతాయి.కోరిన కోరికలు కూడా నెరవేరుతాయని ప్రజల నమ్మకం. కార్తీక పౌర్ణమి నాడు శివుడు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. దేవతలను ఆ రాక్షసుడి దురాగతాల నుంచి విముక్తి కల్పించాడు. దీంతో దేవతలందరూ సంతోషంతో శివుడికి దీపాలు వెలిగించారు. ఈ రోజున చేసే దీపారాధనకు ఎంతో విశిష్టత ఉంది. దీపదానం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని అగ్నిపురాణంలో చెప్పబడింది.చాలా మంది 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. అలా 365 వత్తులు వెలిగించడం వలన సంవ త్సరంలో ఏ ఒక్కరోజు దీపం వెలిగించి కపోయినా కోల్పోయిన పుణ్యాన్ని తిరిగి పొందవచ్చు అనే నమ్మకం. కార్తీక పౌర్ణమి నాడు లక్ష్మీదేవిని ఆరాధిస్తే కూడా మంచి జరుగుతుంది. నారాయణుడిని, శివుడిని కలిసి పూజిస్తే విశేష ఫలితాలను పొందవచ్చు అనే నమ్మకం తో ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో ఎన్ కుంట, ధనియాని చెరువు, తిమ్మమ్మ మర్రిమాను వివిధ దేవాలయాల వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా కోటి సంతకాల సేకరణ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీక రణకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వైసిపి మండల కన్వీనర్ ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వ విధానాలపై, ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలం కావడంతో పాటు మెడికల్ కళాశాలలు ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా మండ లంలోని దొన్నికోట, సుబ్బరా యునిపల్లి, గూడమేకలపల్లి,గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు మండల కన్వీనర్ వివరించారు. స్థానిక నాయకులతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయుడు, నాగరాజు నాయుడు, సిద్ధార్థ, రామకృష్ణ, చిన్న రాము, కమలాకర్, శంకర, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ఇన్చార్జ్ తహసిల్దార్ గా భాస్కర్ రెడ్డి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బుధవారం మండల ఇన్చార్జ్ తాసిల్దార్ గా తాడిమర్రి తహసిల్దార్ భాస్కర్ రెడ్డి బాధ్య తలు స్వీకరించారు. గత తహసిల్దార్ నారాయణస్వామి సెలవులపై వెళ్లడంతో మండల ప్రజలు, రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకూడదని ఆలో చనతో ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు ముదిగుబ్బ ఇన్చార్జ్ తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు.

# జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో లక్షదీపాల జ్వాలతోరణం..





**కూడేరు మేజర్ న్యూస్:–** అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం, స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయము నందు అంగరంగ వైభవంగా కార్తీక పున్నమి వేడుకలు గ్రామ పెద్దలు, భక్తాదులు ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు, కార్తీక పున్నమి పురస్కరించుకొని ఉదయం నుండి మహిళలు పెద్ద ఎత్తున వేలాదిగా తరలివచ్చి ఆలయ ప్రాంగణమంతయు దీపారాధనలతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు. ఓం నమశ్శివాయ, హర హర మహాదేవ అంటూ శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి దర్శించుకున్నారు.దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన కూడేరులో 182 అడుగుల నీటి ప్రవాహంలో పుట్ట రూపం తో వెలసిన,జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం సన్నిధిలో లక్ష దీపాలు భక్తులు వెలిగించారు, వీటితోపాటు జ్వాలా తోరణ%శీ% వెలిగించారు.పూర్వ ఆచారం ప్రకారం మొదటగా ఆలయానికి ఎదురుగా ఉన్న ఎదురు గుడి వీరభద్రుడు ఆలయం లో దీపాన్ని వెలిగించి తర్వాత అర్చకుల మంత్రం చారణ చేసిపాలు పంచుకొని పునీతులయ్యారు. లక్ష దీపాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి లక్ష దీపాల కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాలు పంచుకొని పునీతులయ్యారు. అనంతరం 182 అడుగుల నుండి ఉద్భవించిన స్వయంబు జోడి లింగాలను భక్తులు దర్శించుకున్నారు. లక్ష దీపాలు వెలిగించడానికి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూడేరు సిఐ రాజు ప్రతిష్ట బందోబస్తు వారి సిబ్బందితో కలిసి ఏర్పాటు చేశారు. దేవాలయమునకు వచ్చిన భక్తులకు ఓరుగంటి వారి ఆర్యవైశ్య అన్నదాన సత్రం నందు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ప్రభుత్వ ఆసుపత్రిలో
# పనిచేయని సిటీ స్కాన్

**పట్టించుకోని అధికార యంత్రాంగం**
**ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళండని ఉచిత సలహా**
**రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో దౌర్భాగ్యం**



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత మూడు రోజుల నుంచి సిటీ స్కాన్ మిషన్ పనిచేయకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కనీస కనికరం లేని అధికార యంత్రాంగం దాని మరమ్మతుకు గాని ఇతర ప్రత్యామ్నాయ అంశానికి కానీ చొరవ చూపకుండా ఇక్కడి వైద్యులు నిసిగ్గుగా కనీస కనికరం లేకుండా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళండి అంటూ ఉచిత సలహాను అందిస్తున్నారు. ఇక్కడి ఉన్నతాధికారులకు కనీస ఇంగిత జ్ఞానం కూడా మరిచిపోయి పేద రోగుల బాధలను ఏమాత్రం పట్టించుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా లో ప్రాతినిధ్యం వహిస్తున్న ఇక్కడి అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బంది ఎదురవ్వడం లేదు. వారు కేవలం తమ ఆదాయ వనరులను పెంచుకోవడంలో చూపిస్తున్న చొరవ ఇతర వ్యవహారాలలో పట్టించుకోవడం లేదంటూ విమర్శిస్తున్నారు. గత మూడు రోజుల నుంచి ఇదే తంతు కొనసాగుతున్న అధికారులలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. ఏకంగా నగరానికి చెందిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంలో జారిపడి తలకు గాయం కాగా, అతనిని వారి కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు సిటీ స్కాన్ చేయాలని ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందుబాటులో లేదని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాలని సూచిస్తున్నారు. రాము పేదవారమని తమకు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోనే స్తోమత లేదని వారు చెప్పిన వినకుండా వారిని ఆసుపత్రి నుంచి గెంటేస్తున్నారు. చేసేది లేక ప్రభుత్వ వైద్యం అందగా రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏసీ గదులలో సేద తీరుతున్న అధికారులకు తమ బాధలు ఏమీ పట్టవా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

## శ్రీ సత్య సాయి బాబా జయంతికి
## రూ.27 లక్షలతో పరికరాలు కొనుగోలు
**- పుట్టపర్తి కమిషనర్..**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:–** శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు పుట్టపర్తి మున్సిపాలిటీ సాధారణ నిధుల ద్వారా 27 లక్షలతో పరికరాలు కొనుగోలు చేసినట్లు పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశాల మేరకు సాధారణ నిధులు 27 లక్షలను ఖర్చు చేసి పలు పరికరాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు పుట్టపర్తిలో పెద్ద ఎత్తున జరగనున్న నేపథ్యంలో పలు పరికరాలను టెండర్ ద్వారా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఐదు టన్నుల బ్లీచింగ్ పౌడర్, 25 టన్నుల సున్నం, 500 లీటర్ల పెనాయిల్, కార్మికులకు బూట్లు, గ్లౌజులు, మాస్కులతోపాటు జాకెట్స్, చెత్త వేయడానికి 500 చిన్న డ్రమ్ములు, నీటి డ్రమ్ములు 100, పరకలు, గడార్లు, పారలు వంటి సామాగ్రిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచడానికి సాధారణ నిధుల నుంచి వీటిని కొనుగోలు చేయడం జరిగిందని పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహామూర్తి, మున్సిపల్ ఇంజనీర్ స్వాతి, సానిటరీ అధికారి శివయ్య పేర్కొన్నారు.

## అనంతపురంలో
# వరుస చైన్ స్నాచింగ్‌లు!!

**భయాందోళనలో మహిళలు!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** ఆలమూరు రోడ్ నుండి కోవూరు నగర్ దాకా వరుసగా దొంగల దాడులు ,భయభ్రాంతుల్లో మహిళలుపోలీసుల నిఘా కంటతడి ,చైన్ ముఠా సవాల్ విసురు తోంది!!అనంతపురం నగరంలో చైన్ స్నాచింగ్ కేసులు వరుసగా నమోద వుతూ నగర పోలీసులకు తలనొప్పిగా మారాయి.గత రెండు నెలలుగా మహిళలపై దుండగుల దాడులు పెరిగిపోతుండడంతో ప్రజల్లో భయం నెలకొంది.రెండు నెలల క్రితం ఆలమూరు రోడ్డు ప్రాంతంలో వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును దోచుకెళ్లిన ఘటన తాజాగా మళ్లీ గుర్తుకొచ్చింది.ఇటీవల ఆదర్శనగర్‌లో గుడి నుండి ఇంటికి తిరిగి వస్తున్న మహిళపై దుండగులు దాడి చేసి గొలుసు లాక్కెళ్లారు.తాజాగా నిన్న కోవూరు నగర్‌లో కూడా ఇలాంటి సంఘటన చోటుచేసుకుంది. మహిళ మెడలో ఉన్న బంగారు చైన్‌ను దొంగలు క్షణాల్లో దోచుకెళ్లి పరారయ్యారు.ఈ వరుస సంఘటనలతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సాయంత్రం వేళలు ఒంటరిగా బయటికెళ్లాలనే ఆలోచనకే భయపడుతున్నారు.

మరోవైపు, ఈ దొంగల ముఠా బైక్‌పై వేగంగా కదులుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో నిఘా కెమెరాలకూ దొరకకుండా తప్పించుకుంటున్నట్లు సమాచారం.పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దొంగల జాడ కోసం సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అయినా ఇప్పటివరకు ఆ ముఠా గుర్తించబడకపోవడంతో ప్రజల్లో ఆందోళన పెరిగింది.

నగర ప్రజలు పోలీసుల పహారాను మరింత బలపరచాలని, ముఖ్యంగా మహిళలు తరచుగా తిరిగే దేవాలయాలు, మార్కెట్లు, కాలనీల వద్ద నిఘా కెమెరాలు పెంచాలని కోరుతున్నారు.

## 7న కార్తీక వన సమారాధన
## జిల్లాస్థాయి కార్యక్రమం..
**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** –ఈనెల 7న అమడగొండ పాల్యం నగరవనంలో కార్తీక వనసమారాధన జిల్లాస్థాయి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఈ నెల 11 వరకు కార్తీక వన సమారాధన కార్య క్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందని, ఈ మేరకు జిల్లా సామాజిక వన విభాగం డీఎఫ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 7న ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సామాజిక వన విభాగం ద్వారా ప్రకృతి పరిరక్షణ, చెట్ల పెంపకం, రక్షణ వాతావరణ మార్పుల దుష్ప్రభావాలను నివారించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా డిఐఈఓ ఆధ్వర్యంలో నేటి నుండి వనం మనం– స్వచ్ఛ ఆంధ్ర థీమ్ పై జిల్లా వ్యాప్తంగా కళాశాల విద్యార్థులకు వ్యాస, వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. . అదే రోజు డిఎస్డివో ఆధ్వర్యంలో ఆటల పోటీలు కూడా ఏర్పాటు చేయాలని సూచించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంకు ఎన్నికైన ప్రతినిధులు, విద్యార్థులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను విడుదల

జాతీయ ఉపకార వేతన అర్హత పరీక్షకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని పుస్తక రూపంలో రూపొందించడం అభినం దనీయమని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొనారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖాధికారి కిష్టప్ప, ఎస్ఎస్ఎ.ఎపిసి.దేవరాజ్ లతో కలిసి ఎన్ఎం ఎంయస్ పుస్తకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షల్లో విజయం సాధిస్తే కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున 4 సంవత్సరాలపాటు విద్యార్థులకు స్కాలర్షిప్‌గా ఇస్తుందన్నారు.



# ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థిని ఉషకు బీజేపీ అండ

**- విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**
**- హరీష్ బాబు**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఎన్. ఉష అనే ప్రతిభావంతమైన విద్యార్థిని అనంతపురంలోని ఎస్.ఎస్.బి.ఎన్. డిగ్రీ కళాశాలలో బి.ఎస్.సి. (గణితం) ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన ఈ విద్యార్థిని ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. విద్యలోనే కాకుండా క్రీడా రంగంలోనూ విశేష ప్రతిభ కనబరిచిన ఉష, మంచి కబడ్డీ క్రీడాకారిణిగా ఆల్ ఇండియా స్థాయిలో ఒకసారి, సౌత్ జోన్ స్థాయిలో రెండు సార్లు పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించింది.
ఈ పరిస్థితిని ఆమె తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయానికి వివరించారు. ఈ సమాచారం అందిన వెంటనే, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మరియు బీజేపీ కార్యకర్త చిట్టా రమణ మానవతా దృక్పథంతో స్పందించారు. విద్యార్థిని ఉష విద్యకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుకాకూడదనే భావనతో, హరీష్ బాబు మరియు చిట్టా రమణ స్వయంగా ముందుకు వచ్చి ఆమెకు డిగ్రీ రెండవ సంవత్సరం కళాశాల మరియు పరీక్ష ఫీజుల కొరకు ఆర్థిక సహాయం అందించారు. హరీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు మన సమాజ భవిష్యత్తు. ఉష వంటి ప్రతిభావంతులైన విద్యార్థులు ఆర్థిక సమస్యల వలన వెనుకబడకూడదు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో బీజేపీ ఎల్లప్పుడూ ప్రజలతో, ముఖ్యంగా విద్యార్థులతో పాటు ఉంటుందని అన్నారు. అలాగే ప్రతిభ ఉన్న చోట బీజేపీ సహాయం అందించడమే మా ధర్మం. ఉష వంటి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.

# ఉచిత కంటి శిబిరముల కరపత్రాలు విడుదల

**- రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగభూషణ**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 9వ తేదీ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ, వాటికి సంబంధించిన కరపత్రాలను రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, క్లబ్ సభ్యులతో కలిసి పట్టణంలోని సాంస్కృతిక మండలిలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ కంటి శిబిరాలతో పాటు మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్టణ గ్రామీణ ప్రజలలో స్థిరస్థాయిగా మంచి గుర్తింపు పొందింది అని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్ తో పాటు శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లన్న, గోరకాతి పెద్దారెడ్డి, వారి కుమారుడు కోడళ్ళు గోరకాటి ప్రమీలమ్మ గోరకాటి రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. బీపీ, షుగర్ ఉన్నవారు పరీక్షలు చేయించుకుని రావలెనని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి పట్టణాలలో పల్లెలలో శిబిర విజయవంతముకు కృషి చేయాలని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డు రెండు జిరాక్స్ కాపీలు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి హరినాథ్, వి శివయ్య, ఎం చంద్రశేఖర్, పెద్దారెడ్డి, వై సుదర్శన గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్
# చౌడేశ్వరి దేవి పల్లకి సేవ

**- అధ్యక్షులు అన్నం మల్లికార్జున నేత**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్ లో గల శ్రీ చౌడేశ్వరి ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పౌర్ణమి పల్లకి సేవ దాతలు పుట్లూరు నరసింహులు అండ్ సన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు అన్నం మల్లికార్జున, ఉపాధ్యక్షులు కోశాధికారి మాదన లక్ష్మీనారాయణ, సహకోశాధికారి పూజారి గజేంద్ర, కృష్ణ, పోలా నారాయణస్వామి, రంగం మోహన, ఎంఎల్ నరసింహులు, పూజారి గోపాల్, డైరెక్టర్లు కుల బాంధవులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ వ్యక్తులకు
# ఉపయోగపడుతున్న రెవెన్యూ అతిథి గృహం



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలోని రెవెన్యూ అతిథి గృహం ఎవరికి ఉపయోగపడకుండా, ప్రైవేట్ వాహనాదారులకు ఓ పార్కింగ్ లా తయారైంది. ఈ అతిథి భవనానికి చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడ ధ్వంసమై, చెత్త చెదారం అంతా ఈ ఆవరణం లోకి పడేస్తున్నారు. చుట్టుపక్కలనున్న నివాసులు మండల కేంద్రంలోని నడిబొడ్డున ఉన్న వైఎస్సార్ విగ్రహ కూడలిలో ఇలా చెత్త చెదారం, మురికి ప్రాంత ఆవాసంగా ఉండి ఉంటే, ఇక పల్లెలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలి. ప్రతి నెల, ప్రతి మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రత, కాలుష్య నివారణ, పచ్చదనం పేరిట పలు కార్యక్రమాలను ప్రభుత్వం అధికారుల చేత ప్రజల్లో అవగాహన తేవడానికి కృషి చేస్తున్నప్పటికీ చలనం ఏ మాత్రం లేదు. ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని చెప్పడానికి నిదర్శనం ఈ దృశ్యాలే తార్కాణం అని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఈ అతిథి గృహం పై దృష్టి సారించక పోతే ప్రహరీ గోడ ను నేలమట్టం చేసి ఆ స్థలాన్ని కబ్జా చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కావున సంబంధిత అధికారులు స్పందించి నెల మట్టం కానున్న ప్రహరీ గోడ కు మరమ్మత్తు పనులు చేపట్టి, ఆ స్థలాన్ని కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.

## నసనకోట ప్రభుత్వ పాఠశాల
# విద్యార్థి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక..

**పీడీ ,విద్యార్థిని అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి..**



**రామగిరి మేజర్ న్యూస్:** కార్పొరేట్ పాఠశా లలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా విద్యలోనూ క్రీడలలోను అభివృద్ధి పథంలో దూసుకెళు న్నాయి. తాజాగా బుధవారం ఆర్డిటి క్రీడా మైదానంలో జరిగిన అండర్ 14 కురుష్ పోటీలలో రామగిరి మండలం నసనకోట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సాకే హర్ష అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కళ్యాణి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థిని మరియు రాష్ట్రస్థాయి ఎంపిక కావడానికి ప్రోత్సాహాన్ని అందించిన పీడీ నాగార్జునను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. నసనకోట విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున మురళీమోహన్ రెడ్డి, ప్రవీణ బయాలజీ మరియు సోషల్ ఉపాధ్యాయులు తదితరులు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడా పోటీలలో విద్యార్థి బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు.

# 7 న టింబక్టివ్ కలెక్టివ్ 35 వసంతాల వేడుక..

**రామగిరి మేజర్ న్యూస్:** టింబక్టివ్ కలెక్టివ్ సంస్థ ఈనెల 7వ తేదీకి 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనచైతన్య సమాఖ్య అనుసంధానంతో సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు టింబక్టు కలెక్టివ్ సిబ్బంది తెలిపారు. రామగిరి మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి ఆవరణంలో సాంస్కృత కళా ప్రదర్శనలు జరుగుతాయని అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## ఒక సంతకం
# మీ పిల్లల భవిష్యత్తు మారుస్తుంది

**ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్**
**రుద్రంపేట పంచాయతీలో ఘనంగా కోటి సంతకాల సేకరణ**
**జగన్ అనంత పిలుపుమేరకు ఊపందుకున్న ప్రచారం**



అనంతపురం, మేజర్ న్యూస్, అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రుద్రంపేట పంచాయతీలో బుధవారం కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు అత్యంత జోరుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు. ఒక సంతకం నీ పిల్లల భవిష్యత్తుకు బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దేలా చేస్తుందని వివరిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం వైఎస్ఆర్సిపి శ్రేణుల నేతృత్వంలో అత్యంత ఘనంగా జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు విద్యను దూరం చేయడమే కాదు, పేదలకు అందించాల్సిన అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను పూర్తిగా విస్మరిస్తున్నారని తెలిపారు. చిత్తశుద్ధితో గత ప్రభుత్వ హయాంలో పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించి రాష్ట్రాన్ని ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్. సాదిక్ వలి, షేక్ షా వలి, , వెంకట్రాముడు, కాజా, షాషావలి, అక్కమ్మ, జయమ్మ,, ఆరిఫా, సిమ్మి పాల్గొన్నారు.

# హలో విద్యార్థి చలో అనంతపురం

**విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం - ఏఐఎస్ఎఫ్**
**ఈ నెల 12వ తేదీన అనంతపురంలో జరిగే రాష్ట్ర వ్యాప్త బస్సు జాత ముగింపు సభను జయప్రదం చేయండి**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు జాత ముగింపు సభను జయప్రదం చేయాలని విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు విద్యార్థులతో కలిసి సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని గత నెల అక్టోబర్ 22న ఇచ్ఛాపురంలో ప్రారంభమై నవంబర్ 12వ తేదీ అనంతపురంలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో విద్యారంగానికి ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 6400 కోట్లు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని రద్దు చేసి తక్షణమే ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వైద్య విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 107, 108 మరియు పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని యువగళం పాదయాత్రలో నరా లోకేష్ ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే జీవో నెంబర్ 107 108 77 రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల కేజీబీవీ మోడల్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించి పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలనీ, ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ చేయకుండా మూడు నాలుగు హాస్టళ్లకు ఒకరే వార్డెన్ లో నియమించడం వల్ల విద్యార్థులు సరైనటువంటి సౌకర్యాలు అందడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు జాత ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కోశాధికారి రాజు ఉపాధ్యక్షులు కరుణాకర్ నాయకులు సిద్దిక్, మన్సూర్ వలి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# నింబగల్లు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పీఎం కిసాన్ లాంటి పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో ఏవో రామకృష్ణుడు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఖరీఫ్ లో సాగుచేసిన కంది పంట పొలాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కంది పంట ప్రస్తుతం పూత, కాయ దశలో ఉందని, ఈ దశలో మరుకా మచ్చల పురుగు, కాయ తొలుచు పురుగు పంటను ఆశించే అవకాశం ఉందని గుర్తు చేశారు. పూత కూడా రాలిపోయే అవకాశం ఉందని దీని నివారణకు కోరాజెన్ 60 ఎం ఎల్ / 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేస్తే మేలన్నారు. లేదంటే ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రా / 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పూత బాగా రావడానికి, పూత రాలకుండా ఉండేందుకు బయోజైమ్ 2 ఎంఎల్ / లీటరు నీటికి కలిపి,19 : 19: 19 ఎకరాకు ఒక కేజీ చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.




## కళ్యాణం కమనీయం శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణం

**కనుల పండుగగా కళ్యాణ వైభోగం**
**ఆలయమంతా విద్యుత్ అలంకరణతో ముస్తాబు**
**శివ నామస్మరణతో మారుమ్రోగిన దేవాలయం**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలో గల శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ పార్వతి పరమేశ్వరులకు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు. శ్రీ చిక్కనేశ్వర దేవాలయం నందు కార్తీక మాసం బుధవారం సాయంత్రం స్వాముల మంత్రాల మధ్య శివపార్వతుల కళ్యాణం చూడడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఇది కదా మా భాగ్యం ఇంతకన్నా కావాల్సింది ఏమి ఆ దేవదేవుని కళ్యాణం చూసి మా జన్మ తరించింది అంటూ ప్రజలు తన్మయత్వం చెందారు. ఈ కార్యక్రమంలో వేలాది భక్తులు పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయం ప్రాంగణంలో దీపారాధనలు మహిళలు దీపోత్సవం నిర్వహించారు. కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా ఆలయమంతా విద్యుత్ అలంకరణ ఎంతగానో ప్రజలను ఆకర్షించింది. ఉదయాన్నే స్వామివారికి గంగపూజ రుద్రాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. శ్రీ చిక్కనేశ్వర స్వామి అంటేనే కనేకల్ మండలంలో ఒక నమ్మకం ఒక ఆశ ఎంత బాధతో ఉన్నా ఎన్ని కష్టాల్లో ఉన్న ఒక్కసారి ఆ చిక్కనేశ్వర స్వామిని దర్శించుకుంటే చాలు మా కష్టాలన్నీ తొలిగిపోతాయని భక్తుల విశ్వాసం అనంతరం భక్తులకు ప్రసాదం వినియోగించారు.

## మంత్రి పర్యటన విజయవంతం చేద్దాం

**టిడిపి నేత ధర్మతేజ పిలుపు**



కుందుర్పి, మేజర్ న్యూస్ : ఈ నెల 7, 8వ తేదీల్లో కళ్యాణదుర్గంలో జరిగే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతం చేద్దామని టిడిపి నేత ధర్మతేజ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో టిడిపి మండల కన్వీనర్ ధనుంజయ అధ్యక్షతన స్థానిక ఆర్టిటి కళ్యాణమండపంలో టిడిపి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ధర్మతేజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ తేదీ కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి విచ్చేయు సందర్భంగా మండల వ్యాప్తంగా అధికసంఖ్యలో టిడిపి శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు నీలాస్వామి, టిడిపి సీనియర్ నాయకులు రాఘవేంద్రబాబు, కర్తనపర్తి రామాంజనేయులు, పెద్ద నరసింహప్ప, బసప్ప, చలపతి మాజీ కోఆప్షన్ సభ్యులు తాహిర్ భాష, కుందుర్పి చెరువుకట్ట కమిటీ చైర్మన్ రామ్మూర్తి నాయుడు, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఓబయ్య, కుందుర్పి టౌన్ కన్వీన రంగనాథ్, అనేకమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విరబూసిన బ్రహ్మ కమలాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో ముత్తులూరు అనిత, పెన్నోహోబిలం ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ ముత్తులూరి అశోక్ కుమార్ దంపతుల గృహం పెరట్లో బ్రహ్మ కమలాలు విరబూసాయి. ఎప్పుడో ఎంతో అరుదుగా పూసే బ్రహ్మ కమలాలు బుధవారం వేకువ జామునే ఒకేసారి మూడు బ్రహ్మ కమలాలు విరబూయడంతో ముత్తులూరు అనిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆనందం పంచుకున్నారు. బ్రహ్మ కమలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రత్యేకత కలిగిన పుష్పాలు వారి గృహంలో వికసించడంతో స్థానిక మహిళలతో పాటు గ్రామస్తులు వాటిని చూసేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ముత్తులూరు అశోక్ కుమార్, ముత్తులూరు అనిత మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు బ్రహ్మ కమలాలపై కూర్చొని ఉంటాడని ప్రతీతి. అరుదుగా ఏడాదికి ఒకసారి విరబూసే బ్రహ్మ కమలాలు ఇదివరకు హిమాలయ పర్వతాల్లో లభించే మొక్క కాగా, అది కాలక్రమేనా ప్రతి ఇంటి పెరట్లో పెంచడం ఆనవాయితీగా వస్తున్నట్లు తెలిపారు. ఈ మొక్కపై ఆకులు రూపాంతరం చెందుతాయని గుర్తు చేశారు. తమ ఇంట్లో బ్రహ్మ కమలాలు వికసించడం ఎంతో ఆనందంగా ఉందని, సరిగ్గా ఆరేళ్ల క్రితం ఈ మొక్కను నాటినట్లు తెలిపారు. గతంలో ఇదివరకే ఐదుసార్లు కమలాలు విరబూసినట్లు ముత్తులూరు అనిత దంపతులు సంతోషం వ్యక్తం చేశారు.

## టిడిపి సీనియర్ నాయకులు శేషాద్రి అనారోగ్య కారణాలతో మృతి

కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం కదిరిదేవర పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శేషాద్రి అనారోగ్య కారణంతో మృతి చెందారు. వారి మృతదేహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కదిరిదేవరపల్లి టిడిపి నాయకులు సీనియర్ నాయకుడు, దండా వెంకటేశులు, ములకనూరు తిమ్మరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అవగాహన సదస్సు

**- సిడిపిఓ పద్మావతి**




కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కంబదూరు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ నందు సిడిపిఓ పద్మావతి అధ్యక్షత వహిస్తూ బాల్య వివాహాల నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకోవాలని, అన్ని రంగాలలోనూ ముందుండాలని తెలియజేశారు. అలాగే బాల్య వివాహం చేసుకుంటే ఆడపిల్లలు శారీరకంగా, మానసికంగా సామాజికంగా అభివృద్ధి చెందలేరు. మాతృ మరణాలు శిశు మరణాలు సంభవిస్తాయని తెలియజేశారు.
బాల్య వివాహం జరుగుతుంటే 1098 కు ఫోన్ చేయాలని, బాల్య వివాహం చేసుకుంటే చట్టరీత్యా నేరమని,పెళ్లికి హాజరైనటువంటి వారు పెళ్లికి హాజరైన వారు పెళ్లి తరపు పెద్దలు అందరికి శిక్షలు ఉంటాయని లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెచ్ఎం రామ్మోహన్ స్కూల్ టీచర్స్, చెన్నమల్లప్ప సూపర్వైజర్ పద్మజ, సుశీలమ్మ, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు యానిమేటర్లతో టీడీపీ సమావేశం



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : ఈ నెల 8వ తేదీన కళ్యాణదుర్గం పట్టణంలో రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా జరగనున్న శ్రీ భక్త కనకదాస విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంను విజయవంతం చేయడంపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండల డిఆర్ డి ఏ వెలుగు కార్యాలయంలో వెలుగు యానిమేటర్లతో టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పర్యటన మన మండలానికి గౌరవకరమైన సందర్భం. ప్రతి గ్రామం నుంచి వెలుగు యానిమేటర్లు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కనకదాన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలి అని పిలుపునిచ్చారు. సమావేశంలో వెలుగు యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సత్య సాయి జిల్లా పేరుతోనే హిందూపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలి...

### బిఎస్పి డిమాండ్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో బిఎస్పీ ఆధ్వర్యంలో హిందూపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్లో పెద్ద ఎత్తున బిఎస్పి కార్యకర్తలు నినాదాలతో అంబేద్కర్ సర్కిల్ నుండి మెయిన్ బజార్ గుండా తహశీల్దార్ కార్యాలయం చేరుకొని ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్యకు డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఎస్పి కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా హిందూపురం టిడిపికి కంచుకోటగా మారిందనే ధీమాతో నందమూరి కుటుంబం ఉన్నారు. అయితే అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నప్పటికీ ఎమ్మెల్యేగా ఏమి చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి దాపురించింది అన్నారు. జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ కనీసం జిల్లా కేంద్రం సాధించుకోలేని అసమర్థ ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో నూతనంగా ఆరు జిల్లాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అందులో హిందూపురం పేరు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో హిందూపురం జిల్లా కేంద్రం కావాలని డిమాండ్ చేసిన అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న ఆయన హిందూపురం జిల్లా కేంద్రం సాధించడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. హిందూపురం ప్రాంత ప్రజల గుణపాఠం చెప్పే సమయం అసన్నమైందని హెచ్చరించారు. శ్రీ సత్య సాయి జిల్లా పేరుతోనే హిందూపూర్ జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు బీఎస్పీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిఎస్పి అధ్యక్షుడు రామాంజినప్ప, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణప్ప, సీనియర్ బిఎస్పీ నాయకులు న్యాయవాది లక్ష్మీనారాయణ, ఎస్ సార్ పల్లి శ్రీనివాసులు సుబ్బరాయప్ప, మౌలాలి కలందర్ బాబు రాచపల్లి మూర్తి, కొండప్ప, నరసింహమూర్తి, అనిల్, రవికుమార్ క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సిఐ యుగంధర్‌కు ఘనసన్మానం.



పామిడి మేజర్ న్యూస్ : పామిడి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన యుగంధర్ బదిలీపై కర్నూలు జిల్లా వెల్దుర్తికి వెళుతున్న సందర్భంగా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. అలాగే జమేదారుగా విధులు నిర్వహిస్తున్న ఇబ్రాయిల్ ను గుంతకల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు ఆయనకు కూడా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు మీసాల రామచంద్రయ్య, లక్ష్మన్న, రంగనాయకులు, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వృద్ధుడికి ఆహారం,నీరు అందజేసి మానవత్వం చాటుకున్నారు



పామిడి మేజర్ న్యూస్ : ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో గుర్తు తెలియని వృద్ధుడు మతిస్థిమితం లేని స్థితిలో తీవ్ర బలహీనతతో నిర్వీర్యా ఉన్న అతనిని గమనించిన స్థానికులు కొందూరు రామాంజినే యులు. ముందుకు వచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వృద్ధునికి నీరు, ఆహారం అందజేసి మానవతాదృక్పథం కనబరిచాడు. వృద్ధుడి ఆరోగ్య పరిస్థితిని గమనించిన వైద్య సిబ్బంది మరింత చికిత్స కోసం తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.ఈ సందర్భంగా వారి సేవాభావానికి స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

## విద్యాసంస్థల సమయానికి బస్సులు నడపాలి

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణ కేంద్రంగా నడుస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల పని వేళలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ శివరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ హంపయ్యకు సంబంధిత వినతి పత్రాన్ని అందజేశారు. విద్యార్థులతో కలిసి శివరాజ్ మాట్లాడుతూ విడపనకల్లు మండలం పాల్తూరు, హావలిగి, బొమ్మనహల్ మండలం దర్గా హొన్నూరు, గోవిందవాడ తదితర గ్రామాల నుంచి చదువుకునేందుకు ఇక్కడికి వచ్చే విద్యార్థులు బస్సులు సమయానికి రాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు తరగతులకు సమయానికి హాజరు కాలేకపోతున్నారని గుర్తు చేశారు. దీంతో విద్యార్థులు బోధనలకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అక్కడి గ్రామాల నుంచి ఆర్టీసీ బస్సులను విద్యార్థుల సమయానికి అనుగుణంగా నడపడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డిపో మేనేజర్ హంపయ్య విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సులు నడిచే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఉరవకొండ బాగ్ కన్వీనర్ నిఖిల్ తేజ్, కార్యకర్తలు సురేష్, బాబు, పలు గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా అనేక శివాలయాల్లో కార్తీకపౌర్ణమి వేడుకలు కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలోని చెరువు కట్ట శివాలయం, నీలకంఠేశ్వరాలయం, గుమ్మట శివాలయం, తూముకుంటలోని హరిహరేశ్వర దేవాలయం, రుద్రంపల్లిలోని మైలారా లింగేశ్వరస్వామి దేవాలయంతో పాటు అనేకగ్రామాల్లో కార్తీకపౌర్ణమి వేడుకలు కన్నుల పండుగ నిర్వహించారు. స్థానిక రామాలయంలో జ్వాలాదీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా వందలాది మంది మహిళలు ఆలయాలలో కార్తీక పౌర్ణమి దీపాలను వెలిగించి వారు మొక్కుబడులు తీర్చుకున్నారు.

## ఎమ్మెల్యే అమిలినేనికి కృతజ్ఞతలు తెలిపిన కార్యకర్త కుటుంబం

### రోడ్డు ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త ధనుంజయ కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సాయం



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం వైసీపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ధనుంజయ 9నెలల క్రితం ద్విచక్ర వాహనం ప్రమాదంలో మృతి చెందాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు వారు అనాథలుగా అయినారు అనుకుంటే అతనికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్నందువలన ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా 5 లక్షల రూపాయలు నామిని అయిన భార్య అనితకు ఇవ్వడం జరిగింది. తమకు ఆర్థిక సాయం తెలుగుదేశం పార్టీ నుంచి త్వరగా రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ను కలసి ధనుంజయ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, టిడిపి వైసీపల్లి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ నలుగురు సేవా సమితి భరోసా



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : స్థానిక గుంతకల్లు పట్టణంలోని ధర్మవరం గేట్లో నివాసం ఉంటున్నటువంటి కందూరి అవినాష్ ( బుజ్జి ) తల్లి అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి చికిత్స నిమిత్తం వారి ఖర్చులకు ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆ నలుగురు సేవా సమితి తరపున ఆర్థిక సాయంగా వారి కుటుంబానికి చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ ఆ నలుగురు సేవా సమితి ఎప్పుడు ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుందని మనం కూడా మన చుట్టుపక్కల జరుగుతున్నటువంటి సంఘటనలకు సాటి మానవత్వంతో మన వంతు సహాయంగా నిలిస్తే కుటుంబానికి ఎంతో ధైర్యంగా ఉంటుందని అవకాశం ఉన్నంత వారు ఇంక ఎవరైనా ముందుకొచ్చి అవినాష్ కుటుంబానికి సహాయం అందించగలరని ఆ కుటుంబానికి మనమందరం అండగా ఉందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మొండ్ల కేశవ సభ్యులు లింగేశ్వర్, సాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కమలమల్లేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలోని అతి పురాతనమైన కమల మల్లేశ్వరిస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేకపూజ కార్యక్రమాలు జరిపారు. కార్తీక పౌర్ణమి శుభ సందర్భంగా అనేకమంది భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. భక్తులు కొంగుబంగారంగా కొలిచే కమల మల్లేశ్వరిస్వామి ఆలయంలో ఉదయం నుండి కార్తీకపౌర్ణమి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం రుద్రాభిషేకం, కుంకుమార్చన లాంటి పూజలు జరిగాయి. కొంగుబంగారంగా కొలిచే అనేక మంది ప్రజలు పండ్లు ఫలహారాలు స్వామి వారికి సమర్పించి సుమారు 10000 వేలు పైనే దీపాలను వెలిగించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. రంగురంగు పుష్పాలతో అలంకరించిన శివలింగాన్ని భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరభద్రస్వామి, పార్వతిదేవి దేవీ అమ్మవారు విగ్రహాలకు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిరమిట్లు కొలిపే విద్యుత్ కాంతులతో రంగురంగుల పూలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు.

## మానవ మనుగడకు ప్రాణాధారం చెట్లే

### ఎన్ఎస్ఎస్ పిఒ మణికంఠ



కుందుర్పి, మేజర్ న్యూస్ : మానవ మనుగడకు ప్రాణాధారం చెట్లేనని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మణికంఠ తెలిపారు. ఋషి డిగ్రీకళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ లో భాగంగా ఐదవవరోజు బుధవారం అంగన్వాడి, రైతు భరోసా కేంద్రం, పశువైద్య కార్యాలయ ప్రాగణంలో పిచ్చి మొక్కల్ని తొలగించి పచ్చని చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మణికంఠ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో పట్టణ, పల్లె ప్రాంతాల్లో మానవమనుగడకు కారణమైన చెట్లను ప్రతి ఒక్కరు పెంచాలన్నారు. అనేక ప్రాంతాల్లో పండగల పేరుతో ఎన్నో సంవత్సరాలు వయసు కలిగిన వృక్షాలను పెకలించి వేయడం వల్ల మానవ మనుగడకు మరియు తాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటి దానిని పెంచి పోషించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్లను వెంటనే పూర్తి చేయండి

### - మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలో ఉన్న అమరాపురం మండల కేంద్రం నుండి విరూప సముద్రం వరకు ఉన్న రోడ్డును వెంటనే పూర్తి చేయాలని తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆర్ అండ్ బి రాష్ట్ర అధికారులను కోరారు. స్థానిక పట్టణంలోఉన్న ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద బుధవారం ఆర్ అండ్ బి రాష్ట్ర అధికారులు ఈఎన్ సి ఎల్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఈ, ఈఈ సంజీవయ్య, డీ ఈ లక్ష్మీనారాయణ, ఏ ఈ నరసింహ మూర్తి లతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆయన సూచించారు.. గత వైసిపి పాలనలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ధన దాహానికి కాంట్రాక్టర్లు భయపడి అమరాపురం నుండి విరుప సముద్రం గ్రామానికి మంజూరైన రోడ్డును అర్ధాంతరంగా నిలిపేశారన్నారు. గుంతల మయమైన రోడ్డులో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గుంతల మాయమైన రోడ్లలో అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ఆసపత్రుల పాలవుతున్నారన్నారు., గత పాలకులు ప్రజల క్షేమాన్ని మరిచారని అందుకుగాను ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడంతో అర్ధాంతరంగా ఆగిపోయిన పనులను పునః ప్రారంభించడం జరుగుతుందన్నారు, పూర్తిగా అస్తవ్యస్తమైన అమరాపురం నుంచి విరుప సముద్రం రోడ్డును తొందరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను విన్నవించారు.

## దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రయోజనాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన పథకం ద్వారా దీర్ఘకాలిక లక్ష్యాలు %-% ప్రయోజనాలపై జిల్లా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన పథకంపై లక్ష్యాలను నిర్దేశించుకుని దీర్ఘకాలంగా వాటిని అమలుపరచడంపై జిల్లా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంపై వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇరిగేషన్, ఇండస్ట్రీస్, స్కిల్ డెవలప్మెంట్, బ్యాంకింగ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి మరియు ఆహార భద్రత సాధనను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ధనధాన్య కృష్టి యోజన పథకానికి సంబంధించి జిల్లా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఇందులో 6 ముఖ్య లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణ మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంటకోత తర్వాత నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, నీటిపారుదల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రధాన మంత్రి ధన్-ధన్య కృషి యోజన (%ూవీ-ఙణఖ్%) పథకం యొక్క స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు ఎక్కువ ప్రాప్యతను కల్పించడం, మెరుగైన పాలన %�d% సేవా బట్వాడా మరియు అందుబాటులో ఉన్న వనరులను ఉత్తమంగా ఉపయోగించుకుంటూ జిల్లాలో రైతుల ఆదాయం పెంపు అయ్యేలా ప్రణాళిక ఉండాలన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతుల విస్తరణ, ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, మార్కెటింగ్‌లో సులభతరం, గ్రామీణ ఉపాధి సృష్టి ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు అన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికాలపై శిక్షణ, అధిక దిగుబడి విత్తనాలు, నాణ్యమైన ఎరువులు, పురుగుమందుల సమగ్ర సరఫరా, నీటి వనరుల వినియోగం, మైక్రో ఇరిగేషన్ ప్రోత్సాహకాలు, వ్యవసాయ యంత్రాల సబ్సిడీ అందజేత, పంటల బీమా మరియు పంట నష్టం పరిహారంలో వేగవంతమైన సేవలు, రైతు ఉత్పత్తులకు మార్కెట్ లింకేజ్, నిల్వ/గోదాం సదుపాయాల విస్తరణ, పంటల ప్రాసెసింగ్ యూనిట్ల ప్రోత్సాహం ద్వారా విలువ వృద్ధి పెంచేలా లక్ష్యంగా పని చేయాలన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ పథకం ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని, వ్యవసాయ రంగం మరింత బలోపేతం కావాలని, ఆ దిశగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ పై కోటి సంతకాల సేకరణ



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 05:** మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీ నందు వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నియోజకవర్గ సమన్వయకర్త వీర లక్కప్ప మరియు వైకాపా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉపార్లపల్లి శివన్న ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్య, వైద్యం దూరం చేయాలని చూస్తున్నారన్నారు. ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి వీలు లేకుండా పోయిందన్నారు.ప్రైవేటీకరణ ద్వారాపేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని.కేవలం చంద్రబాబు నాయుడు బినామీలకు ఈ మెడికల్ కాలేజీలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని చూస్తున్నట్లు మండిపడ్డారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు కానీ కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం 5వేల కోట్లు ఖర్చు ఖర్చు చేయరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపిటిసి నాగభూషణ్, మాజీ టెంపుల్ చైర్మన్ మంజునాథ్, జయరాజు, మదనకుంట ఎంపిటిసి హనుమంతరాయ, మడకశిర టౌన్ సెక్రెటరీ అంజలి, ఎంపీటీసీ కంచప్ప, ఎంపీటీసీ నారాయణ గౌడ్, ఏ నారాయణప్ప, ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు చిత్తన్న, నంజుండేశ్వర, ఆటో తిప్పాయ, జెకె నరసింహామూర్తి, శంకర్, బీడీ నర్సింహమూర్తి, ఊదుగురు నాగరాజు, నిద్రగట్ట మంజునాథ్, చంద్రశేఖర్, రాఘవేంద్ర, మల్లికార్జున, యువరాజు, హనుమంతరాయ, విరక్యాతప్ప, చిట్టి నడుకు స్వరూప్, రమేష్, పుట్టప్ప వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం కోసం ఎన్జీవో సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా యువజన సంక్షేమ అధికారి ఎన్ .రవిశంకర్ రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 2025- 26 సంవత్సరానికి గాను జాతీయ యువత, కౌమార (కిశోర బాలికలు) అభివృద్ధి పథకం కింద ఆర్థిక సహాయం కోసం అర్హత కలిగిన లాబాపేక్షలేని ఎన్ పి ఓ, ఎన్జీవో సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆన్ సెట్, యువజన సంక్షేమ అధికారి ఎన్ రవిశంకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను నవంబర్ 1 నుండి 30 వరకు మంత్రిత్వ శాఖ హెచ్టిటిపిఎస్://యూత్. ఎస్. జి ఓ వి. ఇన్/స్కీం/ఎన్ పి వై డి/ఎన్జీవో/లాగిన్ ఆన్లైన్ జి ఐ ఏ పోర్టల్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయని, ఎన్జీవో - దర్పన్ పోర్టల్ లో నమోదు చేసుకొని. చెల్లుబాటు అయ్యే ప్రత్యేక దర్పన్ ఐడి కలిగిన సంస్థలు మాత్రమే .. దరఖాస్ చేసుకోవడానికి అర్హులని తెలిపారు. జిల్లాలోని ఎన్ పి ఓ, ఎన్జీవో సంస్థలు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం లో బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులు అశేషంగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఆలయంలో ప్రమిదలు వెలిగించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఆలయం ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నివాళులు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండక మర్ల ఎస్సీ కాలనీ చెందిన టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజనేయులు మాతృమూర్తి లక్ష్మమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గ్రామానికి చేరుకొని భౌతి కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. నివాళు లర్పించిన వారిలో మాజీ కన్వీనర్ రాజారెడ్డి, గంగాధర్, బాలకృ ష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 6 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్:** మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో కంపచెట్ల లో బుధవారం పేకాట ఆడుతున్న 6 మందిని పట్టుకుని అరెస్ట్ చేసినట్లు బొమ్మనహాళ్ ఎస్ఐ నబిరసూల్, పీఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు. రాబడిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు తెలిపారు. 6 మంది పై కేసు నమోదు చేసి, రూ.6, 130 లు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. మండలం లో ఎవరైనా పేకాట ,మట్కా ఆడుతున్నట్లు గాని తెలిస్తే , సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

## భవలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



**నార్పల మేజర్ న్యూస్:** మండల కేంద్ర పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో బుధవారం భవలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట దీక్షితులు శ్రీనివాసమూర్తి వారి అర్చక బృందం నేతృత్వంలో ఆశేష భక్తుల సమక్షంలో అత్యంత వైభవోపేతంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంను నిర్వహించారు. పూజా క్రతువులను మూడు రోజులపాటు నిర్వహించారు. మొదటిరోజున గణపతి పూజ, కలశ పూజ, గంగపూజ, ద్వార ప్రవేశం, సంకల్పం, నవగ్రహ పూజ, రక్షాబంధనం, వృత్తీకరణం, రెండవ రోజున హోమాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మంత్రపుష్పం, ఏక వార రుద్రాభిషేకం, విగ్రహ మూర్తుల గ్రామోత్సవం, మూడవ రోజున గణపతి, భవలింగేశ్వరుడు, నందీశ్వరుడు, సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల విగ్రహాల ప్రతిష్టాపన, అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్టాపన, కుంభాభిషేకం, పూర్ణాహుతి హోమం తదితర పూజా కార్యక్రమాలను అయ్యలరాజు రామ్మోహన్, అయ్యలరాజు నాగమోహన్ మరియు అయ్యలరాజు వారి కుటుంబ సభ్యుల చేత దీక్షితులు నిర్వహింప చేశారు. పూజల అనంతరం ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ ఆలయ నిర్మాణానికి విశేష కృషి చేసిన యల్. శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి మరియు గ్రామస్తులను పలువురు అభినందించారు. ఈ ఆలయ నిర్మాణం మొత్తం దాతల దాతృత్వంతో నిర్మించడం గమనార్హం. ఈ ఆలయానికి అయ్యలరాజు వారి కుటుంబం ఏడు ఎకరాలు పైగా మాన్యాన్ని స్వామివారికి బహుకరించడం విశేషం. ఈ విగ్రహ ప్రతిష్ట వేడుకను తిలకించడానికి మండల చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మూడు రోజులపాటు కొనసాగిన ఈ విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్తాదులకు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బండ్లపల్లి గ్రామస్తులు అందించిన సేవలకుగాను గ్రామస్తులను భక్తాదులు ప్రత్యేకంగా అభినందించారు.

## 8న కనకదాస జయంతిని జయప్రదం చేయండి

### కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య పిలుపు



**అనంతపురం మేజర్ న్యూస్** : కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస జయంతి రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ఈనెల 8న కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కురుబలు తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 8న ఉదయాన్నే జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున ఉన్న భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కళ్యాణదుర్గంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి కనకదాస జయంతి ఉత్సవాలకు, కనకదాసు నూతన విగ్రహ ఆవిష్కరణకు కురుబ సంఘం నాయకులు తరలి వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుబ సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణయ్య , రాష్ట్ర నాయకులు గంజే నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాల నాగేంద్ర , జిల్లా నాయకులు విఠల్ గౌడ్, బండి పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## సీఐకు ఘన సత్కారం



**పామిడి, రూరల్ మేజర్ న్యూస్:** సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న వి యగంధర్ కర్నూలు జిల్లా వెల్దురికి సీఐ గా బదిలీ అయ్యారు. స్థానిక పోలీసు స్టేషన్ లో సీఐ యుగంధర్కు పోలీసులు బుధవారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఆయన అందించిన సహాయ సహకారాలును సిబ్బం ది కొనియాడారు. మండలంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యక లాపాలను అణచివేసిన తీరును ప్రశంసించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సీఐ వి యుగంధర్, హెడ్ కానిస్టేబుల్ ఇబ్రాయిల్ పలు ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. పలువురు జ్ఞాపికలను అందజేశారు.

## పశుపాతినాతుని సందర్శించుకున్న అడిషనల్ జడ్జ



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్** : రాయదుర్గం మండల పరిధిలో చదం గ్రామ సమీపంలో వెలసిన ప్రసిద్ధిగాంచిన పశు పతి నాదు దేవాలయానికి బుధవారం ఎస్సీ ఎస్టీ కేసుల స్పెషల్ అదనపు జిల్లా జిల్లా జడ్జ్ సాదుబాబు కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి పూజ నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు

## లండన్ లో సీఎం చంద్రబాబు నాయుడును కలిసిన ఎంపీ తనయుడు



**హిందూపురం మేజర్ న్యూస్:-** లండన్ పర్యటన లో తాజ్ హోటల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి తనయుడు బి కే సాయి కళ్యాణ్ సీఎంకు పుష్ప గుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్గా పరుగులు పెడుతున్న నేపథ్యంలో 75 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన చేసి మన రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడానికి మీరు చేస్తున్న కృషి చేయడం చాలా సంతోషం అన్నారు. ఈ రకంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువత యువకులకు పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పన దొరకడం అదృష్టంగా భావించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సాయి కళ్యాణ్ ను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం

**యువజన విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6న కోటి సంతకాల సేకరణ**

**హాజరుకానున్న అనంత వెంకటరామిరెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి**

**విద్యార్థులు, యువత తరలివచ్చి ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం**

**యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పిలుపు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** డాక్టర్ కావాలన్న పేదవాడి కలను చంద్రబాబు ప్రభుత్వం ఛిద్రం చేస్తోందని వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 6వ తేదీన (నేడు) అనంతపురంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హాజరవుతారని తెలిపారు. యువత, విద్యార్థులు, మేధావులు అందరూ కలిసికట్టుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలో 18 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఉంటే అందులో 12 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు చంద్రబాబు పాలనలోనే అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ప్రోత్సహించిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌కు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో పాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందించాలని భావించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలోనే ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లోనూ ఓ వైపు సంక్షేమాన్ని అందిస్తూ మెడికల్ కళాశాల నిర్మాణానికి వైఎస్ జగన్ నడుంబిగించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసలు మెడికల్ కళాశాలల నిర్మాణమే జరగలేదని దుష్ప్రచారం చేశారన్నారు. ఎవరైనా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లు మంజూరు చేయాలని కోరతారని, కానీ చంద్రబాబు మాత్రం వద్దని చెప్పిన ఘనుడని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక సంపద సృష్టి ఏమో గానీ 16 నెలల్లోనే రూ.2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారన్నారు. ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. పీపీపీ పద్ధతిలో చంద్రబాబు తన బినామీలు, అనుచరులకు మెడికల్ కళాశాలలను అప్పనంగా కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అనంతపురంలో గురువారం చేపట్టే కోటి సంతకాల సేకరణలో విద్యార్థులు, యువత తరలివచ్చి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, నగర కార్యదర్శి మైను, యువజన విభాగం నాయకులు హరి, సత్యరెడ్డి పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధి అన్నారు మరుగుదొడ్లు కూడా నిర్మించలేదు...!

**లేపాక్షి మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి అని రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో కోట్లు ఖర్చు పెట్టింది అయినప్పటికీ హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండల పరిధిలోగల సి వెంకటాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు కూడా నిర్మించలేదు , విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందులు పడుతూ పల్లె పాట కార్యక్రమానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులకు తెలియజేశారు ఈ విషయమై పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు సురేంద్ర, బాలాజీ, కన్వీనర్ అభిలాష్ దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే స్పందించిన వారు తమ సొంత నిధులతో మౌలిక సదుపాయాలు కావాల్సిన వాటిని సమకూరుస్తామని విద్యార్థులకు ఉపాధ్యాయులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ జయప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

## లేపాక్షి ఆలయంలో ప్రత్యేక పూజలు

**లేపాక్షి మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మొదట వీరభద్ర స్వామి, పాపనాశేశ్వరుడు, దుర్గాదేవి కి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు అనంతరం పాపనాశేశ్వర లింగం వద్ద కార్తీక మాసం పురస్కరించుకొని జ్వాలాతోరణ పూజలు విశేషంగా నిర్వహించడం జరిగింది ఆ తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఈవో నరసింహమూర్తి, అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహ శర్మ, పురావస్తుశాఖ రాము తదితరులు పాల్గొన్నారు.



## ఆదరణ పథకం అమలుపై సమీక్షా సమావేశం



**శింగనమల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీ కులాల అభివృద్ధి కోసం ఆదరణ 3.0 పథకం ప్రారంభించడానికి విజయవాడ గొల్లపూడిలోని బీసి భవనం నందు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి సత్యనారాయణ ఐఎఎస్,మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన వన్ టు వన్ కార్యక్రమంలో ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆదరణ పథకం 3.0 అమలు చేయడానికీ ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో శింగనమల నియోజకవర్గంలో పాల్గొన్నప్పుడు బీసీలు పలు వినతి పత్రాలు అందించి ఆదరణ పథకం అమలు చేయాలని విన్నవించారు. శింగనమల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఎన్నికల ప్రచారంలో బీసీ కులాల చేతి వృత్తులకు సంబంధించిన వృత్తి పరికరాలు ఆదరణ పథకం ద్వారా అందించి బీసీ కులాల జీవనోపాధి మెరుగుపరుస్తామని అన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందర ఇచ్చిన మరో హామీని అమలు చేసే విధంగా అందరి సలహాలు,సూచనలు ప్రభుత్వం తీసుకొని త్వరలోనే పథకం అమలు చేసేందుకు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు బీసీ కులాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా స్థాయి చెకుముకి సంబరాలకు ఎంపిక

**రాప్తాడు మేజర్ న్యూస్ :**రాప్తాడు మండలం నుండి జిల్లా స్థాయి చెకుముకి సంబరాలకు రెండు జట్లు ఎంపికైనట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు,మండల కన్వీనర్ ఎం.శాంతరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విభాగం నుండి ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల 8,9,10 తరగతి విద్యార్థులు కె.జ్ఞానేశ్వర్ రెడ్డి,వై.త్రిలోచన్,జి.వెంకటసాయి లు ఎంపిక అయ్యారని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల విభాగం నుండి మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్,గొల్లపల్లి 8,9,10వ తరగతికి చెందిన విద్యార్థులు పి.అమరేశ్వర్ రెడ్డి,పి.దర్శన్ రెడ్డి,కె.సాయిచరిత లు ఎంపికైనట్లు వారు తెలిపారు.వీరంతా కూడా రాప్తాడు మండలం తరపున ఈనెల 23న జరిగే జిల్లాస్థాయి చెకుముకి సంబరాల్లో పాల్గొంటారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## మైదానం ప్రాంతం లో గిరిజనుల ఆరాధ్య దేవుడు మీ టు బుక్య విగ్రహం ఏర్పాటు చేయాలి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** అధిక జనాభా గిరిజన మైదానం ప్రాంతంలో మీ టు భూక్య విగ్రహం ఏర్పాటు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ టరింగ్ కమిటీ రాంప్రసాద్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ శ్రీ సేవాలాల్ మహా రాజ్ అడుగుజాడల్లో ఈ జాతిని నడిపించిన ఏకైక మహనీయుడు మీటుబుక్య అని, వారి విగ్రహం ఆలోచన విధానాన్ని లక్ష్యం మార్గంలో అడుగు జాడల్లో కృషి చేశారు. స్వాతంత్రం వచ్చినప్ప టికీ సాధకు బాధలు తండాల్లో గూడాల్లో జీవిస్తూ కొనసాగిస్తు న్నారు. మౌలిక సదుపాయాలు, పరిశుద్య నీళు ,, రోడ్డు సౌకర్యం, లేక ఇబ్బంది పడుతున్నారు. ఎంతో మహానుభావులు జాతి కోసం త్యాగం చేసి వారి స్ఫూర్తిని కొనసాగించాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిం చాలన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించాలి - ఏ ఐ ఎస్ బి డిమాండ్




**హిందూపురం:** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏ ఐ ఎస్ బి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏ ఐ ఎస్ బి ఆధ్వర్యంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. పిపిపి విధానంలో వైద్య విద్య నిర్వహిస్తే పేద, సామాన్య విద్యార్థులకు అందని ద్రాక్షలా మారుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడతామని చెప్పి, ప్రైవేటు పరం చేయడం దోపిడీ చర్యగా ఆయన విమర్శించారు. కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి నాయకులు పవన్, గోపి, భరత్ రెడ్డి, వినోద్, భార్గవ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ,కూడేరు కు చేరుకున్న ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర



**కూడేరు మేజర్ న్యూస్:-** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఐదు రోజులపాటు చేపట్టిన జీపుయాత్ర బుధవారం కూడేరు,ఉరవకొండ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఉరవకొండ కూడేరు కమిటీ యాత్ర బృందానికి స్వాగతం పలికింది అనంతరం ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కూడేరు ఎస్ సి హాస్టల్ విద్యార్థులతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల సమస్యలను పాలకుల చెవికెక్కించడానికి జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అనంతపురం టవర్ క్లాక్ వద్ద నుంచి ప్రారంభమైన యాత్ర గార్లదిన్నె, సింగనమల, తాడిపత్రి, గుత్తి మీదుగా గార్లదిన్నె గుంతకల్లు మీదుగా ఉరవకొండ పట్టణానికి చెరుకుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘముగా అనేక రకాలుగా ఉద్యమాలు నిర్వహిస్తే కనీసం పట్టించుకోండి తీరిక ప్రభుత్వనికి లేదన్నారు. ఉరవకొండ జూనియర్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం సరిగా లేక కాలేజ్ సమయం ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 వరకు ఉండడంవల్ల వారికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులతో సతమతమవుతున్నారు ఇలాంటి అనేక సమస్యలను నడుమ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీటిని పట్టించుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఈ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అవిశ్రాంతంగా పోరాడుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకై, అలాగే క్రీడారంగ అభివృద్ధి కోసం జూనియర్ కళాశాలలో పీడీ పీఈటి పోస్టుల తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. ఈ విద్యారంగ సమస్యలను పరిష్కరించేంతవరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు %బా.వీ%. హరూన్ రషీద్ , భీమేష్, శివ, వంశి, జిల్లా నాయకులు విజయ్,జయవర్ధన్, ఓము, ఉరవకొండ మండల అధ్యక్షుడు రాజేష్ మండల నాయకులు సిద్ధార్థ, తిరుమలేష తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పేరులో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలు..

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం పరిధిలోనిఇప్పేరు గ్రామంలో వైయస్సార్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై వ్యతిరేకిస్తూ వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త పిఏసి మెంబర్ వై విశ్వేశ్వర్ రెడ్డి సూచనల మేరకు బుధవారంఇప్పేరు గ్రామంలో కోటి సంతకాల సేకరణకు భారీ స్పందన లభించింది, ఈ కార్యక్రమం స్థానిక ఎంపీటీసీ డి.రమేష్ అధ్యక్షతన మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు రచ్చ బండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిధిలుగా మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి,జోనల్ ఇంచార్జి బండారు శ్రీనివాసులు, దొంగల ఈశ్వర్ రెడ్డి, మండల వైయస్సార్ పార్టీ యూత్ కన్వీనర్ కేశన్న హాజరు కావడంజరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంమెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు గురించి మండల వ్యాప్తంగా వైయస్సార్ పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. అలాగే గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిగ్రామ పంచాయతీ కమిటీకురుబ రాగే క్రిష్టప్ప, ప్రధాన కార్యదర్శులుబోయ వన్నూరుస్వామి,బాల



ఎర్రప్ప, బోయ దురగయ్య,బళ్లారి లక్ష్మీదేవికార్యదర్శులునీలకంఠరెడ్డి,దూదేకుల నబిరసూల్, కుమ్మర వెంకటేష్,బిరే వెంకటనాయుడు,కమిటీ సభ్యులుమందల భీమన్న, చిన్న వన్నూరుప్ప, బొడ్డు శివ,గడ్డం రామాంజి, ఎన్ నబీరసూల్,చిన్నక్కి మధు,వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వీరికి బైరెడ్డి రామచంద్రారెడ్డి, తిమ్మారెడ్డి, స్థానిక వైస్సార్సీపీ నాయకులు అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని ఎన్నికైన వారిని కోరారు. కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యేవై విశ్వేశ్వరరెడ్డికి, యువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈకార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు దామెరళ్ళ సుబ్బయ్య, మాజీఎంపీటీసీ భాష,ఏరికల ధనుంజయ, క్రిష్టప్ప, దానమీకా, లక్ష్మీదేవి, వన్నూరుస్వామి, బైపీరెడ్డి, శ్రీనివాసులు నాయుడు గ్రామ వైస్సార్సీపీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ కౌన్సిలర్లు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై ఫైర్.!



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఫ్యాక్ష నిజాన్ని పెంచి పోషించింది నువ్వే అంటూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై టిడిపి కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న అధికారంలో లేకపోయినా కూడా పోలీసులు నీకు ఎప్పుడు సెక్యూరిటీని ఇచ్చారు. నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నలుగురు గన్మెన్లతో ఎలా అయితే అరాచకాన్ని సృష్టించావో ఈరోజు అధికారం లేనప్పటికీ కూడా నువ్వు ఇంత స్వేచ్ఛగా తిరుగుతున్నావు అంటే అది మా ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి, మా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి దయాదాక్షిణాల వల్లనే అని మేము బహిర్గంగా చెప్పగలుగుతున్నాం. అప్పట్లో నీ తొత్తు డిఎస్పీ చైతన్య లాంటివాళ్ళు ఈరోజు మాకు లేరు. అప్పుడున్న ఎస్పీ సత్యయేసు బాబు, పక్కిరప్ప లాగా ఇప్పుడు ఉన్న ఎస్పీ జగదీష్ నిష్పక్షపాతంగా వ్యవహారిస్తూ అలాగే తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి మంచివారు కాబట్టే నీ దురాగతాలు, నీ రౌడీ ఇజం ఇంకా నడుసుతున్నది అన్నారు. యాడికి మండలం వెంగన్నపల్లె గ్రామంలో గత నెలరోజుల క్రితం వైసీపీ వాళ్ళు టీడీపీ వారి మీద కొడవలితో దాడి చేస్తే 307 కేసు నమోదు అయినా కూడా 10 మంది ముద్దాయిలలో ఒక్కరిని కూడా ఇంత వరకు అరెస్ట్ చేయలేదు. మమ్మల్ని ఇంత వరకు అరెస్ట్ చేయలేదు అని వైసీపీ వారు కవ్వింపు చర్యలు చేసిన కారణంగానే వెంగన్నపల్లిలో ఈ రోజు జరిగిన సంఘటన కు నిదర్శనం అన్నారు. పోలీస్ వారికి మేము నమస్కరించి అడగడం ఏమంటే ఈ తిమ్మ%శీ%పల్లి రౌడీలను తాడిపత్రి నుండి వెళ్లగొట్టండి, లేదంటే రాబోవు రోజులలో ఇంకా పెద్ద ఎత్తున అల్లర్లు జరిగే అవకాశం ఉంది అని తెలియజేశారు. ఇప్పటికైనా పెద్దారెడ్డిని ఫ్యాక్షన్ బుద్దులు తగ్గించుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని కౌన్సిలర్స్ హెచ్చరించారు.





## వర్కర్ల వినూత్న నిరసన

### అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం
### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట వర్కర్లు నిరసన

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 05:** నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్లు తమ బాధలను తీర్చండి మహాప్రభువు అంటూ వినూత్న రీతిలో నిరసనను వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం నగర పరిధిలోని ఆసుపత్రి ఎదుట చెవిలో పువ్వులు పెట్టుకొని తమ నిరసనను వ్యక్తం చేశారు. శానిటేషన్ వర్కర్లకు అందించాల్సిన జీతాలను అందించకుండా ఇష్టానుసారంగా వారిని తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. నూతన కాంట్రాక్టర్ వచ్చినప్పటి నుంచి పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నామని కోవిడ్ సమయంలో కూడా ఎలాంటి ప్రాణ భయానికి లోను కాకుండా తాము విధులు నిర్వహించామని అయితే ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నూతన కాంట్రాక్టర్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది అటూ మండిపడ్డారు. కేవలం కాంట్రాక్టర్ ఎంఓయు సాకు చూపి వర్కర్లను తొలగించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తాము ఏళ్ల తరబడి ఆసుపత్రిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## 2029లో కార్యకర్తలదే పాలన: వైకాపా ఇన్చార్జి దీపిక..

**లేపాక్షి మేజర్ న్యూస్:** 2029లో కార్యకర్తలదే పాలన జరుగుతుందని హిందూపురం వైసీపీ ఇంచార్జ్ దీపిక పేర్కొన్నారు బుధవారం నాడు మండల పరిధిలో గల నాయన పల్లి, బిసలమానేపల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాల సేకరణ నిర్వహించారు ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు దారా దత్తం చేసేందుకు చంద్రబాబు పూనుకొన్నారని ఆమె ధ్వజమెత్తారు , ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అంతంత మాత్రమేనని రాబోయే ఎన్నికల్లో ప్రజలే టిడిపికి బుద్ధి చెబుతారని తెలిపారు ప్రైవేటీకరణ చేయకూడదని కోటి సంతకాల సేకరణ చేసి ప్రజల ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేస్తామని ఆమె పేర్కొన్నారు ,అలాగే గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి, రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగనన్న ను గెలిపిద్దాం అన్నారు ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ నిసార్, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బషీర్, సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, జిల్లా కార్యదర్శి



కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు రవీంద్రారెడ్డి రామాంజి,బిసలమానేంపల్లి గ్రామ అబ్జర్వర్ రంగా రెడ్డి,నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు విజయ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పన్న, మండల బీసీ సెల్ అధ్యక్షులు రామంజి, సీనియర్ నాయకులు శ్రీరాములు, స్థానిక సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, శేషాద్రి రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మూర్తి, ఫక్రుద్దీన్, రామంజి సుధాకర్ రెడ్డి, డ్రైవర్ రామంజి, కేశవమూర్తి, బాబు, రవికుమార్, చలపతి, ఈడిగ శ్రీనివాసులు బిసల మానేంపల్లి నాయకులు వెంకటాపురం లోకనాథ్ రెడ్డి, మూర్తి, మనోహర్ రెడ్డి, మహేష్, రమేష్ రెడ్డి మురళి, మహమ్మద్, కొండూరు నరసింహులు, బోర్ల సోము, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైదానం ప్రాంతం లో గిరిజనుల ఆరాధ్య దేవుడు మీ టు బుక్య విగ్రహం ఏర్పాటు చేయాలి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** అధిక జనాభా గిరిజన మైదానం ప్రాంతంలో మీ టు భూక్య విగ్రహం ఏర్పాటు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ టరింగ్ కమిటీ రాంప్రసాద్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ శ్రీ సేవాలాల్ మహా రాజ్ అడుగుజాడల్లో ఈ జాతిని నడిపించిన ఏకైక మహనీయుడు మీటుబుక్య అని, వారి విగ్రహం ఆలోచన విధానాన్ని లక్ష్యం మార్గంలో అడుగు జాడల్లో కృషి చేశారు. స్వాతంత్రం వచ్చినప్ప టికీ సాధకు బాధలు తండాల్లో గూడాల్లో జీవిస్తూ కొనసాగిస్తు న్నారు. మౌలిక సదుపాయాలు, పరిశుద్య నీళ్ళు, రోడ్డు సౌకర్యం, లేక ఇబ్బంది పడుతున్నారు. ఎంతో మహానుభావులు జాతి కోసం త్యాగం చేసి వారి స్ఫూర్తిని కొనసాగించాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిం చాలన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించాలి - ఏ ఐ ఎస్ బి డిమాండ్




**హిందూపురం:** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏ ఐ ఎస్ బి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏ ఐ ఎస్ బి ఆధ్వర్యంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. పిపిపి విధానంలో వైద్య విద్య నిర్వహిస్తే పేద, సామాన్య విద్యార్థులకు అందని ద్రాక్షలా మారుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడతామని చెప్పి, ప్రైవేటు పరం చేయడం దోపిడీ చర్యగా ఆయన విమర్శించారు. కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి నాయకులు పవన్, గోపి, భరత్ రెడ్డి, వినోద్, భార్గవ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ,కూడేరు కు చేరుకున్న ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర



**కూడేరు మేజర్ న్యూస్:-** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఐదు రోజులపాటు చేపట్టిన జిపుయాత్ర బుధవారం కూడేరు,ఉరవకొండ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఉరవకొండ కూడేరు కమిటీ యాత్ర బృందానికి స్వాగతం పలికింది అనంతరం ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కూడేరు ఎస్ సి హాస్టల్ విద్యార్థులతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల సమస్యలను పాలకుల చెవికెక్కించడానికి జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అనంతపురం టవర్ క్లాక్ వద్ద నుంచి ప్రారంభమైన యాత్ర గార్లదిన్నె, సింగనమల, తాడిపత్రి, గుత్తి మీదుగా గార్లదిన్నె గుంతకల్లు మీదుగా ఉరవకొండ పట్టణానికి చెరుకుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘముగా అనేక రకాలుగా ఉద్యమాలు నిర్వహిస్తే కనీసం పట్టించుకోండి తీరిక ప్రభుత్వనికి లేదన్నారు. ఉరవకొండ జూనియర్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం సరిగా లేక కాలేజ్ సమయం ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 వరకు ఉండడంవల్ల వారికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులతో సతమతమవుతున్నారు ఇలాంటి అనేక సమస్యలను నడుమ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీటిని పట్టించుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఈ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అవిశ్రాంతంగా పోరాడుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకై, అలాగే క్రీడారంగ అభివృద్ధి కోసం జూనియర్ కళాశాలలో పీడీ పీఈటి పోస్టుల తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. ఈ విద్యారంగ సమస్యలను పరిష్కరించేంతవరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు %వా.వీ%. హరూన్ రషీద్ , భీమేష్, శివ, వంశి, జిల్లా నాయకులు విజయ్,జయవర్ధన్, ఓము, ఉరవకొండ మండల అధ్యక్షుడు రాజేష్ మండల నాయకులు సిద్ధార్థ, తిరుమలేష తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పేరులో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలు..

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం పరిధిలోనిఇప్పేరు గ్రామంలో వైయస్సార్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై వ్యతిరేకిస్తూ వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త పిఏసి మెంబర్ వై విశ్వేశ్వర్ రెడ్డి సూచనల మేరకు బుధవారంఇప్పేరు గ్రామంలో కోటి సంతకాల సేకరణకు భారీ స్పందన లభించింది, ఈ కార్యక్రమం స్థానిక ఎంపీటీసీ డి.రమేష్ అధ్యక్షతన మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు రచ్చ బండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిధిలుగా మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి,జోనల్ ఇంచార్జి బండారు శ్రీనివాసులు, దొంగల ఈశ్వర్ రెడ్డి, మండల వైయస్సార్ పార్టీ యూత్ కన్వీనర్ కేశన్న హాజరు కావడంజరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంమెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు గురించి మండల వ్యాప్తంగా వైయస్సార్ పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. అలాగే గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిగ్రామ పంచాయతీ కమిటీకురుబ రాగే క్రిష్టప్ప, ప్రధాన కార్యదర్శులుబోయ వన్నూరుస్వామి,బాల



ఎర్రప్ప, బోయ దురగయ్య,బళ్లారి లక్ష్మీదేవికార్యదర్శులునీలకంఠరెడ్డి,దూదేకుల నబిరసూల్, కుమ్మర వెంకటేష్,బిరే వెంకటనాయుడు,కమిటీ సభ్యులుమందల భీమన్న, చిన్న వన్నూరుప్ప, బొడ్డు శివ,గడ్డం రామాంజి, ఎన్ నబీరసూల్,చిన్నక్కి మధు,వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వీరికి బైరెడ్డి రామచంద్రారెడ్డి, తిమ్మారెడ్డి, స్థానిక వైస్సార్సీపీ నాయకులు అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని ఎన్నికైన వారిని కోరారు. కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యేవై విశ్వేశ్వరరెడ్డికి, యువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈకార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు దామెరళ్ళ సుబ్బయ్య, మాజీఎంపీటీసీ భాష,ఏరికల ధనుంజయ, క్రిష్టప్ప, దానమీకా, లక్ష్మీదేవి, వన్నూరుస్వామి, బైపీరెడ్డి, శ్రీనివాసులు నాయుడు గ్రామ వైస్సార్సీపీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆర్డివో దంపతులు

**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక కేంద్రంలోని శ్రీ భక్త మార్కొండేయ స్వామి ఆలయంలో ఆహ్వానం మేరకు బుధవారం కదిరి ఆర్డివో వి.వీ.యస్ శర్మ దంపతులు విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మార్యాద పూర్వకంగా ఆర్డివో దంపతులను స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆర్డివో మాట్లాడుతూ కార్తీక మాసం లో దైవ దర్శనం చాలా సంతోషంగా ఉందని. పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు



**నార్పల మేజర్ న్యూస్:** నార్పల మండల పరిధిలోని గడ్డంనాగేపల్లి గ్రామం లో శ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో గత కొన్ని వందల సంవత్సరాల క్రితం నుండి స్వామివారి సన్నిధానంలో పుట్ట ఉండటం విశేషం. కార్తీక పౌర్ణమి సందర్భంగా వోము ఆకారంలో ఉన్న 101 దీపాలతో వెలిగేంచారు. ఆలయంలో భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి. ఆలయాలను విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. గ్రామ ప్రజలు స్వామి వారి సంకీర్తనలతో భక్తి శ్రద్దలతో నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదములను స్వీకరించారు.

## 2029లో కార్యకర్తలదే పాలన: వైకాపా ఇన్చార్జి దీపిక..

**లేపాక్షి మేజర్ న్యూస్:** 2029లో కార్యకర్తలదే పాలన జరుగుతుందని హిందూపురం వైసీపీ ఇంచార్జ్ దీపిక పేర్కొన్నారు బుధవారం నాడు మండల పరిధిలో గల నాయన పల్లి, బిసలమానేపల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాల సేకరణ నిర్వహించారు ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు దారా దత్తం చేసేందుకు చంద్రబాబు పూనుకొన్నారని ఆమె ధ్వజమెత్తారు , ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అంతంత మాత్రమేనని రాబోయే ఎన్నికల్లో ప్రజలే టిడిపికి బుద్ధి చెబుతారని తెలిపారు ప్రైవేటీకరణ చేయకూడదని కోటి సంతకాల సేకరణ చేసి ప్రజల ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేస్తామని ఆమె పేర్కొన్నారు ,అలాగే గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి, రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగనన్న ను గెలిపిద్దాం అన్నారు ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ నిసార్, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బషీర్, సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, జిల్లా కార్యదర్శి



కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు రవీంద్రారెడ్డి రామాంజి,బిసలమానేంపల్లి గ్రామ అబ్జర్వర్ రంగా రెడ్డి,నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు విజయ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పన్న, మండల బీసీ సెల్ అధ్యక్షులు రామంజి, సీనియర్ నాయకులు శ్రీరాములు, స్థానిక సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, శేషాద్రి రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మూర్తి, ఫక్రుద్దీన్, రామంజి సుధాకర్ రెడ్డి, డ్రైవర్ రామంజి, కేశవమూర్తి, బాబు, రవికుమార్, చలపతి, ఈడిగ శ్రీనివాసులు బిసల మానేంపల్లి నాయకులు వెంకటాపురం లోకనాథ్ రెడ్డి, మూర్తి, మనోహర్ రెడ్డి, మహేష్, రమేష్ రెడ్డి మురళి, మహమ్మద్, కొండూరు నరసింహులు, బోర్ల సోము, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## వర్కర్ల వినూత్న నిరసన

### అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం
### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట వర్కర్లు నిరసన

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 05:** నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్లు తమ బాధలను తీర్చండి మహాప్రభువు అంటూ వినూత్న రీతిలో నిరసనను వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం నగర పరిధిలోని ఆసుపత్రి ఎదుట చెవిలో పువ్వులు పెట్టుకొని తమ నిరసనను వ్యక్తం చేశారు. శానిటేషన్ వర్కర్లకు అందించాల్సిన జీతాలను అందించకుండా ఇష్టానుసారంగా వారిని తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. నూతన కాంట్రాక్టర్ వచ్చినప్పటి నుంచి పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నామని కోవిడ్ సమయంలో కూడా ఎలాంటి ప్రాణ భయానికి లోను కాకుండా తాము విధులు నిర్వహించామని అయితే ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నూతన కాంట్రాక్టర్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది అటూ మండిపడ్డారు. కేవలం కాంట్రాక్టర్ ఎంఓయు సాకు చూపి వర్కర్లను తొలగించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తాము ఏళ్ల తరబడి ఆసుపత్రిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# వరి పంట లో దోమ పోటు నివారించు కోవాలి

## రైతులకు వ్యవ సాయ విస్తరణ అధికారి సూచన



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** వరి పంటల నల్లమాడ మండలం లో బ్రౌన్ ప్లాంట్ యాపర్అనే కీటకం (దోమ పోటు) అధికంగా వరి పంట పైన ఆశించినట్లు మండల వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట రంగాచారి సూచించారు. బుధవారం ఎదుల వారిపల్లి లో నరసింహులు రైతు వ్యవసాయ వరి పంటను పరిశీలిం చడం జరిగింది. ప్రస్తుతం ఈ దోమపోటు ఆశించటం వలన వరి పంట పొట్ట దశలో ఉన్న వరి పొలమును పరిశీలిం చడం జరిగింది. నెలకు పొరుగుతున్నందువలన ఈ దోమపోటు అధికంగా విస్తరిస్తుం దన్నారు. దీనినివా రణకు ముందుగా నీటి నిలువను అరికట్టాలి. ఎక్కువగా నీరు లేకుండా చూడాలని, పొలం చుట్టూ గడ్డి మొక్కలు లేకుండా నివారించి, యూ రియా మోతాదుకు మించి వేయరాదని, అధికంగా యూరియా వాడటం తో కూడా దోమ పోటు వస్తుందన్నారు. ప్రస్తుతం అధికంగా ఉన్నచోట రైతులు క్రిమి సంహారక మందులు పే ఎక్సలన్ ఎ కరానికి 95 ఎంఎల్, లేద అసిస్పేట్ మందులు వాడి దోమ పోటు నివారించవచ్చునని. అదేవిధంగా వరి పంటపై పాము పొడ తెగులు కూడా అధికంగా ఆశించటం జరుగుతుందన్నారు. ఈ తెగులు వలన కాండం కింద భాగంలో నల్లటి మచ్చలు ఏర్ప డి క్రమేణా కుళ్ళిపోయి పంట వాలి పోవటం జరుగుతుంది. విత్తనం పాలు పోసుకోదని వివరించారు. వరి వంగడాలు బూజు పట్టినదానిలా మారిపోతుంది. ఈ పాము పొడ తెగులు నివారణకు గాను ఎక్సక నాజోలు మందును ఎకరాకు పావు లీటర్ చొప్పున పంటపై పిచికారీ చేయాలి. లీటర్ నీటికి 30 ఎం ఎల్.చొప్పున నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సలహాలు సూచనలు అందించారు. అందు కోసం రైతులు ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వరి పంటల పైన జాగ్రత్త వహించాలని అందుకోసం వ్యవ సాయ శాఖ అధికారు లు సలహాలు సూచనలు తప్ప కుండా పాటించి అధిక దిగుబడుల సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

# పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రవాస్ యోజన



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మండల స్థాయి ప్రవాస్ యోజ న కార్యక్రమాన్ని బుధ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు వీరాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వ హించగా ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు రొద్దం ఉత్తమ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భం గా మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అని, అలాంటి పార్టీలో పనిచేయడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమని తెలిపారు. పార్టీ బలమే కార్య కర్తల సమష్టి కృషి అని, ధర్మవరం రూరల్ మండలంలో ప్రతి పోలింగ్ బూత్ కమి టీలు, శక్తి కేంద్రాలు, వివిధ మోర్చాల కమి టీలను పూర్తి చేయా లని సూచించారు. అదేవిధంగా బిజెపి పార్టీ విలువలు, సిద్ధాం తాలు కలిగిన పార్టీ అని, కార్యకర్తలు వాటి ని ప్రజలకు చేరవేయాలన్నారు. కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్య కర్తదేనన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోది దేశ అభివృద్ధి కోసం ఆత్మనిర్భర భారత్ దిశగా అనేక సంస్కర ణలను అమలు చేస్తున్నారని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్స హించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలకు పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీ య జనతా పార్టీ నాయకులు సున్నం పల్లి రంగారెడ్డి, బోడెద్దులవారిపల్లి అశ్వర్థప్ప, నరసిం హులు, రాజశేఖర్, బీజేవైఎం నరేష్ చంద్రారెడ్డి, రమణ, సురేష్, చలపతి, మేకల వెంకటరమణ, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం

## వైసీపీ మండల కన్వీనర్ మండల రవికుమార్ రెడ్డి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి వైసిపి ఇంచార్జ్ బి .ఎస్ మక్బూల్ అహ్మద్ హాజరుకాను న్నారన్నారు. గురువారం ఉదయం 8:30 గంటలకు అల్లుగుండు గ్రామ పంచాయతీలో, 9:30 బాలేపల్లి తండా లో, 10:30 గంటలకు దేవరింటిపల్లి పంచాయతీ నందు కోటి సంతకాల కార్యక్రమం చేపడుతున్నట్లు మండల కన్వీనర్ పేర్కొన్నారు. కార్య క్రమానికి మండలం లోని వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులతో పాటు ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు రాష్ట్ర జిల్లా, మండల, గ్రామ మండల నాయకులు కార్యకర్తలు అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

# స్మశాన దారి పరిష్క రించకపోతే కలెక్టరేట్ ముట్టడి... కెవిపిఎస్

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కొర్లకుంట ఎస్సీ కాలనీ వాసుల స్మశాన వాటిక సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని స్మశాన వాటికల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి చేపడతామని కెవిపిఎస్ నాయకులు రమణ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం కొర్లకుంట గ్రామ ఎస్సీ కాలనీ వాసులు స్మశానానికి దారి చూపించాలని ఐదు రోజులు గా తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కొనసాగిస్తున్నారు. ఈ ఉద్యమానికి కెవిపిఎస్ జిల్లా కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు రమణ మాట్లాడుతూ కొర్లకుంట గ్రామ ఎస్సీ కాలనీ వాసులు పార్థివ దేహాన్ని పూడ్చుక ముందు లేనిపోని హామీలు ఇచ్చి, ఆ తర్వాత తప్పించు కోవడం తగదన్నారు. ఎస్సీ కాలనీ వాసుల సమస్యలను విస్మరించడం చిలమత్తూరు తహశీల్దార్ కే చెందుతుందని విమర్శించారు. అలాగే జీవో 1235 ప్రకారం ప్రతి గ్రామంలో స్మశానానికి దారి కల్పించడం, స్మశానం లేని గ్రామాలకు రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి కాంపౌండ్, కరెంట్, నీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జివో లో ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, గోపాలకృష్ణ, నరేంద్ర, నరేష్, రామాంజి, మూర్తి, గోపాల్, వేణు, ఆదిలక్ష్మమ్మ, గంగమ్మ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# హరి,హర నామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** హైందవ సంస్కృతి, సాంప్రదాయాలు పురాణేతిహాసాలు మేరకు హరి, హరులకు అత్యంత ప్రీతి కరమైన రోజుగా భావించే కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భం గా బుధవారం మండల వ్యాప్తంగా గల దేవాలయాలను భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వార్లను భక్తిశ్రద్ధలతో సందర్శించుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక శ్రీ గణేశ హరిహర దేవా లయం, శ్రీ పార్శ్వలిం గేశ్వర స్వామి దేవా లయం, గుంజేపల్లి లోని కన్యకల గొంది లో గల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం లో పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి, కౌండిన్య వినాయకునికి సప్త శేషు సుబ్రమణ్య స్వామి వార్లకు తెల్లవా రుజాము నుండి ప్రత్యేక పూజలు హొమాలు , మహా న్యాస పూర్వక రుద్ర అభిషేకాలు, ఆకాశ దీపం, ధ్వజస్తంభం దీపారాధన, కోటి దీపోత్సవం, జ్వాలా తోరణ దర్శనం, నిర్వహించారు, పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, దీపోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గణేశా హరిహర దేవా లయ పూజారి రఘు నాథ్ శాస్త్రి మాట్లాడు తూ శివునికి విష్ణుకు కార్తీక మాసం ఎంతో ఇష్టమైన మాసమని వేదాలు పురాణాలు తెలుపుతున్నాయన్నారు. దీపారాధనకు విశేష ప్రాధాన్యం ఉందని, శివ విష్ణు దేవాలయాలు రెండిరటిలో దీపాలు వెలిగించిన, ఆకాశ దీపం, జ్వాలాతోరణం దర్శించిన పాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వా సమని తెలిపారు. కార్తీక పౌర్ణమి సంద ర్భంగా భవాని శంకర్ స్వామి కి ప్రత్యేక అలంకరణలు పూజలు రుద్రాభి షేకాలు హొమాలు నిర్వహించడం జరిగింది. అయ్యప్ప మాలధారులు, భవానీ మాలదారులు, శివ మాలధారులు, భక్తులు పెద్ద ఎత్తున స్వామిని దర్శించుకున్నారని తెలిపారు.

# అనారోగ్యంతో అంగన్వాడీ ఆయా మృతి

## నివాళులర్పించి, రూ. 6వేలు ఆర్థిక సాయం అందించిన సీడీపీఓ

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** కదిరి పట్టణంలోని నిజాంవలీ కాలనీ సెక్టార్ పరిధిలోని కొలిమి ఏరియా సెంటర్ అంగన్వాడీ సహాయకురాలు (ఆయా) చంద్రకళ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న కదిరి ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక ఆయా చంద్రకళ భౌతిక ఖాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేస్తూ.. రూ. 6వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యకర్త పిల్లలున్నారు. కార్యకర్త మృతి విషయం ఉన్నతాధికారులకు నివేదించి, కుటుంబానికి ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో సూపర్‌వైజర్ మమత, సీఐటీయూ నాయకురాలు సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటింటా స్వదేశీతో ఆత్మనిర్భర్ భారత్ సాధ్యం

## ఆత్మనిర్భర్ భారత్ ఇంచార్జ్ సామాల కేశవరెడ్డి

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు కాలనీల్లో బుధవారం కదిరి పట్టణ అధ్యక్షులు పీట్ల రామకృష్ణ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఇంటా స్వదేశీ - ఇంటింటా స్వదేశీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, ఆత్మనిర్భర్ భారతి ఇంచార్జ్ సామల కేశవరెడ్డి, మహిళా నాయకురాలు కృష్ణవేణి, బార్ ఇంతియాజ్ , జిల్లా కార్యదర్శి విడగొట్టు అశోక్ హాజరయ్యారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశానికి కలిగే ప్రయోజనాలను తెలియజేసి, ఇళ్లకు, వాహనాలకు స్వదేశీ స్టిక్కర్లు అంటించి, కరపత్రాలను పంచుతూ స్వదేశీ వస్తువులనే వాడుతానని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఉపాధ్యక్షులు శ్రీను,రిహాన ఖద్దర్ వెంకటరమణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి తెదేపాలో చేరిన పలువురు నాయకులు

## పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర,మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని హళ్ళికేర, గొల్ల హట్టి గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప, చిత్తప్ప ముకుందప్ప, ఆనంద్, ముద్దప్ప నాయకులతో పాటు 20 కుటుంబాలు వైసిపి పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా పార్టీలోకి చేరారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయం వద్ద బుధవారం పార్టీలోకి చేరిన నాయకులకు ఆయన పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ, గ్రామంలోని నాయకులందరిని సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి పనిచేయాలని ఆయన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్, సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, జయప్ప, కృష్ణప్ప, నాయకులు పాల్గొన్నారు.

## దేశ నాయకుల చిత్రపటాలకు రూ.10000లు విరాళం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధిలో భాగంగా దేశనాయకులు చిత్రపటాల కోసం ఆ గ్రామానికి చెందిన గ్రామ పెద్ద యోగానంద రూ. 10,000లు వితరణ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని లక్ష్యంతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పాఠశాలలో దేశ నాయకులు చిత్రపటాల అవసరమని గుర్తించిన యోగానంద అందుకు తన వంతు సహాయంగా రూ. 10000లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్పకి బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది లక్ష్మన్న, జయశ్రీ, అనసూయమ్మ, మరియు గ్రామ పెద్దలు కర్తనపర్తి రామాంజినేయులు, ఓబులేష, స్కూల్ కమిటీ ఛైర్మెన్ పద్మక్కమారుతి, వైస్చైర్మెన్ హనుమంతరాయుడు, సభ్యులు మల్లీ, చిరంజీవి, జూనాంపల్లి వీరాంజి, సోషల్ మీడియా అల్తాఫ్, మరియు ట్కెలర్ నాగరాజులు పాల్గొన్నారు.

## పంటల సాగులో విత్తన శుద్ధి చేసుకోవాలి - ఏవో వెంకట కుమార్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం ఎ.నారాయణపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఏవో వెంకట కుమార్ పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. రబీలో పంటలను సాగు సమయంలో.. విత్తన శుద్ధి కాన్ఫిడర్ తో ఖచ్చితంగా చేసుకోవాలన్నారు. 30 నుంచి 40 రోజుల వరకు పంటను రసం పీల్చు పురుగుల నుంచి కాపాడుకోవచ్చునని ట్రైకోడర్మావిరిడి తో విత్తన శుద్ధి చేసుకోవడంతో తెగలు నుంచి కాపాడుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బ్యాల్ల మురళి కృష్ణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది శ్రీవిద్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## డి ఎస్ సి లో నూతనంగా రిక్రూటైన.. ఉపాధ్యాయులకు సి ఎల్ లు, ఒ హెచ్ లను మంజూరు చేయాలి..

### ఎస్ టి యు డిమాండ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** డి ఎస్ సి 2025 ద్వారా రిక్రూటై నూతనంగా ఉపాధ్యాయ వృత్తి లో చేరిన వారందరికీ తప్పకుండా సి ఎల్ లు, ఒ హెచ్ లను మంజూరు చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 3న ఉపాధ్యాయ వృత్తి లో చేరి ఒక నెల పూర్తి అయినప్పటికీ సి ఎల్ లు, ఒ హెచ్ లకు అర్హత లేదని జిల్లాలోని చాలా మండలాలలో, ఉన్నత పాఠశాలల్లో ఇవ్వక పోవడాన్ని ఎస్ టి యు జిల్లా శాఖ పక్షాన ఇది అన్యాయమని ఉద్యోగము వచ్చింది అనే సంతోషాన్ని కుటుంబము, పిల్లలతో గడపడానికి నెలకు రావాల్సిన సి ఎల్ లు ఒ హెచ్ లను లీప్ యాప్ లో పొందుపరచకపోవడం అన్యాయం అని దాని సాకుతో సి ఎల్ లు ఒ హెచ్ లను ఇవ్వక పోవడాన్ని ఖండిస్తూ తప్పకుండా వారికి రావాల్సిన సి ఎల్ లు, ఒ హెచ్ లను మంజూరు చేయాలని ఎస్ టి యు జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అక్కల్కోట్ ఆశ్రమంలో జ్వాలాతోరణం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం హెచ్ఎల్సీ కెనాల్ వద్దనున్న అక్కల్కోట్ ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం సాయంత్రం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జ్వాలా తోరణం వెలిగించారు. ఆలయంలో కార్తీక దీపాలను వెలిగించుకొని సమీపంలోని హెచ్.ఎల్.సి కెనాల్ లో వదిలారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ గావించారు.



## బెంగళూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై కోటీ సంతకాల కార్యక్రమం విజయవంతం చేయండి

### రాష్ట్ర బీసీ సెల్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 05:** వైద్య కళాశాలలు మరియు ఆసుపత్రుల నిర్వహణ కోసం కుట్రల లో భాగంగా కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పి పి పి విధానానికి వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా కొనసాగుతున్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా, మన నాయకుడు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బి.సి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ మంత్రివర్యులు కె.వి ఉషశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప హాజరవుతున్నారు. అందులో భాగంగా, బెంగళూరు లో నవంబర్ 9 ఆదివారం ఉదయం 10.00 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని, ఎప్పటిలాగే మీ అందరి మద్దతు, సహకారం ఎంతో అవసరం. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఈ పోరాటంలో మీరందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థలం మాజీ ఎమ్మెల్యే ఆర్ మంజునాథ్ కార్యాలయం రామయ్య ఇన్ క్లావ్, నియర్ నాగసంద్ర మెట్రో స్టేషన్, బెంగళూరు నందు కార్యక్రమం నిర్వహించుటకు తీర్మానం చేయడం జరిగిందని కార్యక్రమాన్ని ఈనెల 9న ఆదివారం నాడు దిగ్విజయంగా పూర్తి చేయాల్సిన బాధ్యత వైకాపా శ్రేణులపై ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైకాపా బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు కోరారు. వివరాల కోసం క్రింది రంగనాథ్: 9901585996 చేతన్: 8143396613, మంజు : 8867727637 చిద్దు:88611 49248 ల చరవాణి సంఖ్యను వాడుకోవాలని సూచించారు.



## కురుబలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..

### 8న కళ్యాణదుర్గం మంత్రి పర్యటనను అడ్డుకుంటాం..

### కురుబ యువత రాష్ట్ర అధ్యక్షుడు బిల్లే మంజునాథ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కళ్యాణదుర్గంలో ఈనెల 8వ తేదీన కురుబల ఆరాధ్యద్కెవం శ్రీ భక్త కనకదాస విగ్రహావిష్కరణ, జయంతి కార్యక్రమానికి విచ్చేస్తున్న మంత్రి నారా లోకేష్.. ఇచ్చిన హామీలు నెరవేర్చి విగ్రహావిష్కరణ చేయాలని కురుబ యువత రాష్ట్ర అధ్యక్షుడు బిల్లే మంజునాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కుప్పం నియోజకవర్గంలో కనకదాస విగ్రహావిష్కరణ సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కురుబల ఓట్లు కోసం కురుబ కులానికి ఎమ్మెల్సీ, టీటీడీ బోర్డు మెంబర్, గుడికట్ల పూజరులకు గౌరవ వేతనం ఇస్తానని కురుబల సాక్షిగా ప్రమాణం చేస్తూ హామి ఇచ్చారన్నారు. ఆ హామీలు నెరవేర్చిన తరువాత మంత్రి నారా లోకేష్ విగ్రహావిష్కరణ చేస్తే బాగుంటుందన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర కురుబ యువత నాయకులు మంత్రి లోకేష్ను అడ్డుకుంటామని తెలిపారు. ప్రభుత్వం వచ్చి 16 నెలలవుతున్నా ముఖ్యమంత్రి హామీని నెరవేర్చకపోవడం చూస్తే.. కురుబలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు.